www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

## గీత గోవిందం - ముందు మాటలు

- రమాపతిరావు



ఉత్కళదేశంలో పూరీ దగ్గర కిందుబిల్వం అనే గ్రామంలో జయదేవకవి 12వ శతాబ్దంలో జన్మించారు. ప్రజల గుండెల్లో అజరామరంగా నిలిచిపోయిన ఆయన యొక్క గీతగోవింద మహాకావ్యం, భావికాలంలో నారాయణతీర్ధ ఇత్యది మహావాగ్గేయకారులకు స్పూర్తిదాయకమైయ్యింది.

అంతేకాకుండా అనేకమంది దీనిని ఆంగ్లం, జర్మన్, ఫ్రెంచ్, లేటిన్ మొదలైన భాషల్లోకి అనువాదం చేశారు. మొట్టమొదట విలియం జోన్స్ చేసిన ఆంగ్ల అనువాదం పెద్ద సంచలనాన్నే కలిగించింది. "ఆర్నాల్డ్ సాంగ్ ఆఫ్ సాంగ్" పేరుతో చేసిన ఆంగ్ల భావానువాదం చాలా ప్రాచుర్యం పొందింది.

ఈ గీతి కావ్యంలో మూడే పాత్రలు – రాధ, కృష్ణుడు మరియు సఖి. విరహవేదన ఈ కావ్యంలోని విషయం. ఇందులో లౌకికంగా శృంగారం కనిపించినా, ఆధ్యాత్మికతే ప్రధానం. భక్తి, శృంగారం ఇందులో ఎంతో మధురంగా కలసిపోయాయి. ఇందులోని సఖి నాయికా-నాయకుల విరహవేదనను పరస్పరం తెలియజేసి వారిని సన్నిహిత పరచడానికి ప్రయత్నిస్తూ – ప్రేయసీ ప్రియుల ఆనంద సమాగమానికి దారితీస్తుంది.

12 సర్గలుగా విభజించబడ్డ ఈ గీతగోవిందంలో అనేక శ్లోకాలతోబాటు 24 కీర్తనలు వున్నాయి. మొదటి కీర్తన మినహా, అన్ని కీర్తనల్లో 8 చరణాలు వున్నాయి. మొదటి కీర్తనలో మాత్రం 10 చరణాలు వున్నాయి. అందుకే ఈ మహాకావ్యం 'అష్టపదులు' గా కూడా ప్రసిద్ధం

భక్తుడు తన స్వామిలీలను శృంగారపరంగా భావించి తన్మయమై తరిస్తాడు. జయదేవుడు రాధా-కృష్ణ ప్రేమలీలలు గానంచేసి, తాను రసావేశం పొందడమేగాక, శ్రోతలకు కూడా ఆ రసావేశం కలిగించాడు. జయదేవుడు తన గీతాల్లో కావ్యాత్మను కాపాడుతూనే ఇహ-పరాలకు ఉపయోగపడేలా రచన సాగించాడు. లౌకికత్వం కనపరుస్తూనే ఆధ్యాత్మిక చింతన చేశాడు.



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

# ప్రధమ సర్గము – సామోద దామోదర:

### మంగళాచరణములు

**శ్లో. మేఘుఈర్మేదుర మంబరంవనభువశ్యామా స్తమాలద్రుమై:**
**నక్తం భీరు రయం త్వమేవ తదిమం రాధే! గృహంప్రాపయ**
**ఇథం నందనిదేశత శ్చలితయో: ప్రత్యధ్వకుంజద్రుమం**
**రాధామాధవయోర్జంతి యమునాకూలేరహ: కేళయ:**

శ్రీకృష్ణుని పెంపుడు తండ్రి నందుడు రాధతో ఇలా అంటున్నాడు: "మబ్బులు ఆకాశంలో దట్టంగా వున్నాయి. అరణ్యసీమలు చీకటి కానుగు చెట్లతో నల్లగా వున్నాయి. కృష్ణయ్య రాత్రుల్లో భయపడతాడు. నీవు తొందరగా కృష్ణుణ్ణి ఇంటికి తీసుకువెళ్ళు" అని రాధకు కృష్ణుణ్ణి అప్పగించాడు. యమునా నదీతీరంలో వెళుతూ పొదరిండ్లలో విహరిస్తూ రాధాకృష్ణులు చేసిన రహస్యక్రీడలు విజయవంతమగు గాక.

### ఇష్టదేవతా ప్రార్ధన

**శ్లో. వాగ్దేవతా చరిత చిత్రిత చిత్తసద్మా**
**పద్మావతీ చరణ చారణ చక్రవర్తీ**
**శ్రీవాసుదేవ రతికేళి కధాసమేత**
**మే తం కరోతి జయదేవ కవి: ప్రబంధం**





వాగ్దేవతయైన సరస్వతీదేవి విలాసములు తన హృదయములో కలిగి, గీతాలకు తన భార్య పద్మావతితో నాట్యం చేయించే జయదేవుడను నేను, శ్రీకృష్ణుని శృంగారకేళిని వివరించు ప్రబంధాన్ని రచిస్తున్నాను.

## కావ్య వివరణ

**శ్లో. యది హరిస్మరణే సరసమ్మనో**
**యది విలాస కలా సుకుతూహలం**
**మధుర కోమలకాంత పదావలీం**
**శృణు తదా జయదేవ సరస్వతీం**

హరిని స్మరించుటయందు మీ మనస్సు రసవంతమైతే, స్వామి విలాస కళలయందు మీకు కుతూహలం వుంటే, మధురములు కోమలములు మనోహరములు అయిన పదములు గల ఈ జయదేవకవి కవితలను వినండి.



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

## కవి ప్రశంస

**శ్లో. వాచ: పల్లవ యత్యుమాపతిధర స్సందర్భశుద్ధిం గిరాం**
**జానీతే జయదేవ ఏవ శరణ: శ్లాఘ్యో దుమాహద్రుతే:**
**శృంగారోత్తర సత్ప్రమేయ రచనై రాచార్య గోవర్ధన**
**స్పర్ధీ కోపి నవిశ్రుతశ్శ్రుతిధరో ధోయీ కవిక్ష్మాపతి:**

జయదేవుడు లక్ష్మణసేన మహారాజుయొక్క ఆస్థానకవి. ఆ ఆస్థానంలో ఇతర కవీశ్వరుల గురించి, తన గురించి ఇలా చెబుతున్నాడు "ఉమాపతిధరుడు పదములను చిగురింపజేయును. ఆయన మాటలలో సందర్భశుద్ధి జయదేవకవియే ఎరుగును. శరణ కవి ఊహించడానికే వీలుగాని శబ్దవేగం విషయంలో శ్లాఘ్యనీయుడు. శృంగారరసమే ప్రధానంగా కల కావ్యరచనలో గోవర్ధనాచార్యులవారితో పోటీపడగలవారు లేరు. శ్రుతిధరుడను కవి సుప్రసిద్ధుడు. ధోయీకవి సాక్షాత్తు కవిరాజే"



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

# ద్వితీయ సర్గ: - అక్లేశ కేశవ:

**శ్లో. విహరతి వనె రాధా సాధారణ ప్రణయే హరౌ**

**విగళిత నిజోత్కర్షా దీర్ష్యావశేన గతాన్యత:**

**క్వచిదపి లతాకుంజే గుంజన్మధు వ్రతమండలీ**

**ముఖర శిఖరే లీన దీనాప్య్వాచ రహ: సఖీం**

శ్రీకృష్ణుడు బృందావనంలో అందరు స్త్రీలనూ, తనతో సమానంగా ప్రేమిస్తూ విహరిస్తూ ఉండగా రాధకు ఈర్ష్య కలిగింది. తనూ, మిగిలిన గోపికలూ సమానమెట్లా అవుతారు? తన ఎడ ఎక్కువ ప్రేమ చూపాలి గదా! అట్లా ప్రత్యేకానురాగం చూపని కృష్ణుని మీద అలిగి, ఈర్ష్యతో, సహించలేక మరోచోటికి వెళ్ళిపోయింది. తుమ్మెదల ఝుంకారంతో మ్రోతగల మరో పొదరింట్లో చేరి దు:ఖంతో ఏకాంతముగా తన చెలికత్తెతో ఇలా అంటున్నది.



**అష్టపది 5**

మధురిపు రత్న కంఠిక

ఘూర్జరీ రాగేణ యతి తాళేన చ గీయతే

సంచరదధర సుధా మధుర ధ్వని ముఖరిత మోహన వంశం

చలిత దృగంచల చంచల మౌళి కపోల విలోల వతంసం

రాసే రరిమిహ విహిత విలాసం

స్మరతి మనో మమ కృత పరిహాసం (ధృతం)



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

చంద్రక చారు మయూర శిఖండక మండల వలయిత కేశం

ప్రచుర పురందర ధనురనురంజిత మేదుర ముదిర సువేషం

గోప కదంబ నితంబవతీ ముఖ చుంబన లంభిత లోభం

బంధుజీవ మధురాధర పల్లవకలిత దరస్మిత శోభం

విపుల పులక భుజ పల్లవ వలయిత వల్లవ యువతి సహస్రం

కర చరణోరసి మణి గణ భూషణ కిరణ విభిన్న తమిస్రం

జలద పటల చలదిందు వినిందక చందన తిలక లలాటం

పీన పయోధర పరిసర మర్ధన నిర్ధయ హృదయ కవాటం

మణి మయ మకర  మనోహర కుండల మండిత గండముదారం

పీతవసన మనుగత మునిమనుజ సురాసుర వర పరివారం

విశద కదంబ తలె మిళితం కలి కలుష భయం శమయంతం

మామపి కిమపి తరంగదనంగ దృశా మనసా రమయంతం

శ్రీ జయదేవ భణిత మతిసుందర మోహన మధు రిపు రూపం

హరి చరణ స్మరణం ప్రతి సంప్రతి పుణ్యవతామనురూపం

సఖీ! కదులుచున్న సుధామధురమైన అధరమునుండి వెలువడు ధ్వనితో మోహనమైన పిల్లనగ్రోవి కలవాడు, కదలుచున్న తలలో-పింఛము కలవాడు, చెక్కిళ్ళపై కదలుచున్న కర్ణాభరణములు కలవాడును, రాసకేళిలో క్రీగంట గోపికలను చూస్తూ నన్ను పరిహాసించే హరినే నా మనస్సు స్మరిస్తున్నది.



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

ఇతర గోపికలతో స్వేచ్ఛగా విహరిస్తూ, తనను లక్ష్య పెట్టని కృష్ణుని అపరాధమునకు బాధపడుతూ కూడా రాధ అతనినే స్మరిస్తున్నది.

నల్లని కేశములతో గుండ్రముగా చుట్టుకొనియున్న నెమలిపింఛము, హరివిల్లు చుట్టుకొన్న మేఘం వలె ఉన్నది.  అటువంటి కృష్ణుడు నాకు జ్ఞాపకం వస్తున్నాడు.

చెలీ! గోపికల ముఖ చుంబనమునందు ఆసక్తి కలవాడును, బంధూపుష్ప సమానమైన పెదవిపై చిరునవ్వు గల కృష్ణుని నా మనస్సు స్మరిస్తున్నది.

సంతోషంతో పులకించిపోతున్న వేనవేల గోపయువతుల కౌగిళ్ళతో చుట్టబడినవాడును, కరములు, చరణములు, వక్షస్థలము నందు గల మణిభూషణముల కాంతితో చీకటిని పోగొడుతున్న కృష్ణుని స్మరిస్తున్నాను.

మేఘ సమూహంలో కదిలే చంద్రునివలే తన లలాటంలో చందనపు బొట్టు కలవాడును, గోపికల లావు చన్నులచే మర్దింపబడుటవలన కఠినమైన (దయలేని) హృదయ కవాటము కలవాడును అయిన కృష్ణుని నా మనస్సు స్మరిస్తున్నది.

మణిమయములైన కుండలములతో ప్రకాశించు గండస్థలము కలవాడును, పీతాంబరమును ధరించినవాడును, తనను అనుసరించుచున్న మునులు, మనుజులు, సురాసుర పరివారము కలవాడును అయిన కృష్ణుని నా మనసు స్మరిస్తున్నది.

విశాలమైన కదంబ వృక్షము చెంత నన్ను కలుసుకొనుటకై నిలుచున్నవాడును, కలియుగ కాలుష్య భయమును శమియించువాడును, కాలము కలిగించు చూపుతో, మనస్సుతో నన్ను రమియింపజేయు వాడగు  హరిని  నా మనసు స్మరిస్తున్నది.



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

అతి సుందరమైన, మోహనమైన మధురిపుయగు శ్రీకృష్ణుని రూపమును వర్ణించు ఈ జయదేవకవి గీతము – ఈ కాలమున పుణ్యవంతుల హరిచరణ స్మరణకు తగియున్నది.

**శ్లో. గణయతి గూణ గ్రామం భామం భ్రమాదపి నేహతే**
**వహతి చ పరీతోషం దోషం విముంచతి దూరత:**
**యువతిషు వలత్తృష్ణే కృష్ణే విహరతి మాం వినా**
**పునరపి మనో వామం కామం కరోతి కరోమి కిం**

నన్ను విడచి ఇతరులతో క్రీడించువాడునూ, యువతులలో ఎంతో తృష్ణ గలవాడును అయిన కృష్ణుని మరలా నామనస్సు కోరుకొనుచున్నది. అతని గుణగానమే చేయుచున్నది. భ్రమచేతనైనా కోపము పొందదు. అతని దోషములను మరచుచున్నది. పైగా సంతోషము పొందుచున్నది. ఏమి చేయనే చెలీ!

**అష్టపది**

*అక్లేశకేశవ మంజరీతిలకం మాళవగడూడ రాగేన ఏకతాళీ తాళేన చ గీయతే*

**నిభృత నికుంజ గృహం గతయా నిశి రహసి నిలీయ వసంతం**
**చకిత విలోకిత సకల దిశా రతి రభస భరేణ హసంతం**
**సఖి! హే కేశిమధన ముదారం**
**రమయ మయా సహ మదన మనోరధ భావితయా స వికారం (ధృతం)**

**ప్రధమ సమాగమ లజ్జితయా పటు చాటు శతైరనుకూలం**
**మృదు మధుర స్మిత భాషితయా శిధిలీకృత జఘున దుకూలం**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

**కిసలయ శయన నివేశితయా చిరమురసి మమైవ శయానం**

**కృత పరిరంభణ చుంబనయా పరిరభ్య కృతాధర పానం**

**అలస నిమీలిత లోచనయా పులకావలి లలిత కపోలం**

**శ్రమ జల సకల కళేబరయా వర మదన మదాదతిలోలం**

**కోకిల కలరవ కూజితయా జిత మనసిజ తంత్ర విచారం**

**శ్లధ కుసుమాకుల కుంతలయా నఖ లిఖిత ఘన స్థన భారం**

**చరణ రణిత మణి నూపురయా పరిపూరిత సురత వితానం**

**ముఖర విశృంఖల మేఖలయా సకచ గ్రహ చుంబన దానం**

**రతి సుఖ సమయ రసాలసయాదర ముకుళిత నయన సరోజం**

**నిస్సహ నిపతిత తనులతయా మధుసూదన ముదిత మనోజం**

**శ్రీ జయదేవ భణిత మిదమతిశయ మధు రిపు నిధువన శీలం**

**సుఖముత్కంఠిత గోప వధూ కధితం వతనోతు సలీలం**



చెలీ! నాలో ఎన్నో మదన వాంఛలున్నవి. అవి నా మనస్సులో దాగివున్నవి. అవి ఫలించే రీతిగా ఆ హరి నాతో రమించునట్లు చేయవే!

ఉదారుడు, అనేక శృంగార వికారములు గలవాడు, నేను ఏకాంతముగా పొదరింట్లో ఉన్నప్పుడు నాతోగూడా రాత్రియందు రహస్యంగా అక్కడే దాగియుండువాడు, నేను

భయంతో నలుదెసలా చూచుచుండ హఠాత్తుగా నన్ను పట్టుకొని రతి సలుపువాడు కృష్ణుడు.

మొదటి కలయికలో సిగ్గుపడుచున్న నాతో ఏవేవో మంచిమాటలు చెప్పి బులిపించు అనుకూలుడు, తియ్యని చిరునవ్వుతో నను మాటలలో దింపి కొంటెగా నా నడుముకు గల వస్త్రమును లాగినవాడు!

చిగురుటాకుల శయ్యలో పడుకొనియున్న నా వక్షస్థలము పైనే చాలాసేపు పడుకొనెడివాడు, ఆలింగన చుంబనాదులతో నా అధరమును పానము చేయువాడు!

కనులు మూసుకొని ఆనందపడుచున్న నన్ను చూచి అతని చెంపలు గగ్గురుపాటు పొందెను. అలసటతో నాశరీరము తడిసినది. అతడు కామోద్రేకములో ఒళ్ళు తెలియకున్నాడు.

రతియొక్క అంతములో నేను కోకిల కలరవము చేయుచుండగా మన్మధ తంత్ర విచారము సలుపువాడును, పూలురాలి పడిపోయిన, చెదిరిన కురులు గల నా ఘనమైన స్తనములపై తన గోళ్ళతో వ్రాయువాడు,

నా చరణముల నూపురములు ధ్వనించుచుండగా నాతో సంభోగించినవాడును, నా నడుమునకు ఒడ్డాణము శబ్దము చేయుచూ ఊడిపోగా, నా కొప్పు పట్టుకొని చుంబించువాడును!

నేను సంభోగము వలన కలిగిన ఆనందముతో ఆలసనై యున్న నాపై కొంచెము ముకుళించినవాడును, నిస్సహాయంగా పడియున్న నా శరీరమున మదన వాంఛను ఉదయింపజేసినవాడును అయిన మధుసూదనునితో నన్ను రమింపజేయవే! చెలీ!



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

శ్రీ జయదేవ కవి విరచితమైనదియు, మధురిపుడగు శ్రీకృష్ణుని అధిక రతిశీలము కలదియు, శృంగార లీలలు తెలుపునదియు, అధికమైన ఆసక్తి గల గోప వధువైన రాధ ద్వారా చెప్పబడినదియు అయిన ఈగీతము సుఖప్రదమగు గాక!

**శ్లో. హస్త స్రస్త విలాస వంశమనృజు భ్రూవల్లి మద్వల్లవీ**
**వృందోత్సారి దృగంత వీక్షిత మతిస్వేదార్ద్ర గండస్థలం**
**మాముద్వీక్ష్య విలజ్జితం స్మిత సుధా ముగ్ధాననం కాననే**
**గోవిందం వృజ సుందరీ గణ వృతం ప్శ్యామి హృష్యామి చ**

చేతినుండి జారిన విలాసమైన వేణువు కలవాడును, వంకర తీగలవంటి కనుబొమలు గల గోపికా బృందంలో ఆసక్తితో చూచువాడును, చెమటతో తడిసిన చెక్కిళ్ళు కలవాడును నన్ను చూచి సిగ్గుపడువాడును, చిరునవ్వుల అమృతంతో అందమైన ముఖం కలవాడును అగు గోవిందుని బృందారణ్యంలో చూస్తున్నాను, సంతోషిస్తున్నాను.

**శ్లో. దురాలొక స్తోక స్తబక నవకాశోక లతికా**
**వికాస: కాసారోపవన పవనోపి వ్యథయతి**
**అపి భ్రామ్యద్భృంగీ రణిత రమణీయా న ముకుళ**
**ప్రసూతిశ్చూతానం సఖి శిఖరిణీయం సుఖయతి**

చిన్న చిన్న పువ్వుల గుత్తులతో సొగసైన అశోక వృక్షములు గల సరస్సులతో విరాజిల్లు ఉద్యానవనములలోని గాలి సయితం నన్ను బాధిస్తున్నది. ఆడు తుమ్మెదల గానము చే రమణీయమైన శిఖరాలు గల మామిడి చెట్ల మొగ్గలు సైతం నాకు సుఖకరంగా లేవు.

**శ్లో. సాకూత స్మితమాకులాకుల గళద్ధమ్మిల్లముల్లాసిత**
**భ్రూవల్లీ కమలీక దర్శిత భుజా మూలోర్ధ్వ హస్త స్తనం**
**గోపీనాం నిభృతం నిరీక్ష్య గమితాకాంక్షశ్చిరం చింతయ**
**న్నంతర్ముగ్ధ మనోహరం హరతు వ: క్లేశం నవ: కేశవ:**

భావగర్భితమైన చిరునవ్వులు గలిగి, కామోద్రేకముతో జారుచున్న కొప్పులు గలిగి పైకెగయు కనుచూపులు గలిగి, ఏదో నెపముతో చేతులు పైకెత్తి స్తనములు చూపుచున్న గోపికలను రహస్యంగా చుచి వారి అనురాగాన్ని అర్ధం చేసికొని, వేరే ఆశలు వదిలి, అంతర్ముగ్ధ మనోహరుడై కేశవుడు మన క్లేశములను పోగొట్టుగాక.

**||ఇతి శ్రీ జయదేవ కృతౌ గీతగోవిందే అక్లేశకేశవో నామ ద్వితీయ స్సర్గ:||**



www.newaavakaaya.com presents :

గీత గోవిందం

---

# తృతీయ సర్గ: - ముగ్ధ మధుసూదన:

**శ్లో. కంసారిరపి సంసార వాసనాబద్ధ శృంఖలాం**

**రాధామాధాయ హృదయే తత్యాజ వ్రజసుందరీ:**

శ్రీకృష్ణుడు కూడా సంసార వాసనలలో కట్టిపేయగల రాధను మనసులో తలచుకొని అందమైన గోపస్త్రీల నందరినీ త్యజించెను.

**శ్లో. ఇతస్తతస్తా మనుసృత్య రాధికా**

**మనంగ బాణ వ్రణ ఖిన్న మానస:**

**కృతానుతాప: స కళింద నందినీ**

**తటాంత కుంజే విషసాద మాధవ:**

మదన బాణముల తాకిడిచే కలిగిన గాయములచే వేదన పడుచున్న మనస్సు గలవాడు, రాధను బాధించితినే అని పశ్చాత్తాపము పడుచున్నవాడును అయిన కృష్ణుడు రాధికను ఇక్కడా అక్కడా వెదికి ఆమెను గానక యమునా నదీ తటమున గల ఒక పొదరింటిలో విషాదముతో కూర్చుండెను.

**అష్టపది 7**

- **ముగ్ధమధుసూదన హంసక్రీడనం ఘూర్జరీ రాగ యతి తాళాభ్యాం గీయతే - భూపాళ రాగం ఆది తాళం**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

మా మియం చలితా విలోక్య వృతం వధూ నిచయేన

సాపరాధతయా మయాపి న వారితాతిభయేన

హరి హరి హతాదరతయా గతా సా కుపితేన (భృవం)

కిం కరిష్యతి కిం వదిష్యతి సా చిరం విరహేణ

కిం ధనేన జనేన కిం మమ జీవితేన గృహేణ

చింతయామి తదాననం కుటిల భ్రూ కోప భరేణ

శోణ పద్మమివోపరి భ్రమతాఆకులం భ్రమరేణ

తామహం హృది సంగతామనిశం భృశం రమయామి

కిం వనేనుసరామి తామిహ కిం వృధా విలపామి

తన్వి ఖిన్న మసూయయా హృదయం తవాకలయామి

తన్న వేద్మి కుతో గతాసి న తేన తేనునయామి

దృశ్యసే పురతో గతాగతమేవ మే విదధాసి

కిం పురేవ ససంభ్రమం పరిరంభణం న దదాసి

క్ష్మ్యతామపరం కదాపి తవేదృశం న కరోమి

దేహి సుందరి ! దర్శనం మమ మన్మధేన దుతోమి

వర్ణితం జయదేవకేన హరేరిదం ప్రవణేన

మిందుబిల్వ సముద్ర సంభవ రోహిణీ రమణేన





గోపికా సమూహముచే ఆవరింపబడియున్న నన్నుజూచి రాధ బాధపడి అలిగి వెళ్ళిపోయినది. నేను అపరాధిని గనుక భయముతో ఆమెను వెళ్ళవద్దని వారించలేక పోయితిని. నాయందు ఆదరము కోల్పోయినదై రాధ కోపముతో వెళ్ళిపోయినది.

ఆరాధ చిర విరహము వలన ఏమి చేయగలదు, ఎంఇ అనగలదు? ఇక నాకు ధనముతో ప్రయోజనమేమి పరిజనముతో పనియేమి? ఇంటితో పనియేమి? ఇక నా జీవితముతో ప్రయోజనమేమి?

కోప భారము చేత వంకరలు తిరిగిన కనుబొమలతో, పైన తిరుగుచున్న తుమ్మెదచే చికాకు పడు ఎర్ర తామర వలేనున్న రాధ ముఖమును స్మరించుచున్నాను.

నేను వన ప్రదేశమున రాధను ఎందుకు వెదకుచున్నాను? ఈ అడవిలో వృధాగా ఎందుకు విలపిస్తున్నాను? రాధ నా హృదయంలోనే వున్నదిగదా! ఆమెను సంతోషపరుస్తాను.

చెలీ! నేను చేసిన అపచారం వలన నీవు అసూయచే ఖిన్నురాలవైనావని భావిస్తున్నాను. లేనిదే, ఎందుకు నను విడిచి పోతావు? నేను నమస్కరిస్తున్నాను, బ్రతిమాలుచున్నాను. నాకు నీ ప్రవర్తన అర్థం కావడంలేదు.

నా సమక్షంలో కనబడుతున్నావు. అటూఇటూ వస్తూ పోతూ వున్నావు. కానీ పూర్వంలాగా నాలో తన్మయత్వం గలిగేలా నన్ను కౌగిలించుకోవడం లేదు. ఎందువలన?

సుందరీ ! క్షమించు. ఇలాంటి తప్పిదం మళ్ళీ చేయను. నాకు దర్శనం ఇవ్వు. మన్మధ బాధనొందుచున్నాను.





బిందు బిల్వ వంశవారాశి సుధాకరుడును, హరిదాసుడును అయిన జయదేవ కవిచేత ఈ గీతము వర్ణించబడినది.

**శ్లో. హృది బిసలతా హారో నాయం భుజంగమ నాయక:**
**కువల దళ శ్రేణీ కంఠే న సా గరళ ద్యుతి:**
**మలయజ రజో నేదం భస్మ ప్రియా రహితే మయి**
**ప్రహరసి హర భ్రాంత్యానంగ ! కృధా కిము ధావసి**

ఓ మదనా ! ప్రియురాలు లేని నన్ను శివుడని భ్రమపడి నీ పుష్పబాణములు నాపై విసరకుము. నా వక్షస్థలమున తామరతూడుల హారము సర్పముగాదు. నా కంఠమున గల నల్ల కలువ రేకులు గరళముగాదు. ఇది చందనపు పొడి, భస్మము కాదు. కోపంతో నన్నెందుకు బాధిస్తున్నావు?

**శ్లో. పాణౌ మా కురు చూత సాయకమముం మా చాపమారోపయ**
**క్రీడానిర్జిత విశ్వ మూర్ఛిత జనాఘాతేన కిం పౌరుషం?**
**తస్యా ఏవ మృగీదృశో మనసిజ ప్రేంఖత్కటాక్షాశుగ**
**శ్రేణీ జర్జరితం మనాగపి మనో నాద్యాపి సందుక్షతే**

నీ క్రీడల చేత విశ్వమునే నిర్జించిన మదనా ! చేతిలో మామిడిపువ్వు బాణము పట్టకుము. ధనుస్సును సంధింపకుము. నేను మూర్ఛితుడను. నన్ను బాధ పెట్టుట నీకు పౌరుషమా? లేడి చూపుల నా ప్రియురాలి కటాక్ష బాణ పరంపరతో చిల్లులు బడిన నామనస్సు ఇంకా స్వస్థ పడలేదు.

**శ్లో. భ్రూ పల్లవం ధనురపాంగ తరంగితాని**
**బాణా గుణ: శ్రవణపాళి రతి స్మరేణ !**

**తస్యామనంగ జయ జంగమ దేవతాయా**
**మస్త్రాణి నిర్జిత జగంతి కి మర్పితాని?**

తనకు విజయం కలిగించే సంచార దేవత వలె వున్న రాధలో ఆ మన్మధుడు ఆమె చిగురాకువంటి కనుబొమ్మే ధనువుగా, ఆమె తరంగితములైన చూపులే బాణములుగా, ఆమె శ్రవణపాళి అల్లెత్రాడుగా, జగమును జయించగల అస్త్రాలన్నీ ఆమెలోనే వుంచాడా?

**శ్లో. భ్రూ చాపే నిహిత: కటాక్ష విశిఖో నిర్మాతు మర్మ వ్యధాం**
**శ్యామాత్మా కుటిల: కరోతు కబరీ భారోఒపి మారోద్యమం**
**మోహం తావదయం చ తన్వి ! తనుతాం బింబాధరో రాగవాస్**
**సద్వృత్త: స్తనమండల స్తవకధం ప్రాణైర్మమ క్రీడతీ**

తన్వీ ! రాధా ! నీ కనుబొమ్మ యను విల్లులో ఎక్కుపెట్టిన నీ క్రీగంటి చూపులనే బాణములు మర్మస్థానములో వ్యధను కలిగించవచ్చు. నల్లగాను, వంకరగాను వున్న నీ జడ చంపడానికి ప్రయత్నించ వచ్చు. అనురాగము గల దొండపండు వంటి నీ పెదవి మోహము కలిగించవచ్చు. కానీ గుండ్రముగా వున్న నీ స్తనమండలం నా ప్రాణాలతో ఎందుకు ఆడుకుంటున్నది?

**శ్లో. తాని స్పర్శ సుఖాని తే చ సరళా: స్నిగ్ధా దిశోర్విభ్రమా:**
**తద్వక్త్రాంబుజ సౌరభం స చ సుధా స్యందీ గిరాం కక్రిమా**
**సా బింబాధర మాధురీతి విషయాసంగేపి చేన్మానసం**
**తస్యాం లగ్న సమాధిహంత ! విరహ వ్యాధి: కధం వర్ధతే**

అవే స్పర్శ సుఖాలు, అవే తరళములు స్నిగ్ధములు అయిన విలాసములు, అదే ముఖ కమల సౌరభము, అదే అమృతము చిందించు వాక్చాతుర్యము, అదే తియ్యని దొండపండు వంటి పెదవి.

ఇలా ఆమె అవయవాలను ఆరాధిస్తూ నా మనస్సు రాధలో ఏకాగ్రమై వున్నప్పటికీ నా విరహ వ్యాధి వృద్ధి అవుతున్నదే గాని తగ్గుటలేదు. కారణమేమి?

**శ్లో. తిర్యక్కంఠ విలోల మౌళితరళోత్తంసస్య వంశోచ్చర**
**ద్దీప్తిస్థాన కృతావధాన లలనా లక్షైర్న సంలక్షితా:**
**సమ్ముగ్ధే మధుసూదనస్య మధురే రాధా ముఖేందౌ సుధా**
**సారే కందళితాశ్చిరం దదతు వ:క్షేమం కటాక్షోర్మయ:**

కంఠం అడ్డంగా తిప్పి, తలలోని కిరీటం కదులుచుండగా, దీప్తిస్థానంలో వేణువు మ్రోగుచుండగా, ఆ పాటలోని ఆసక్తితో వచ్చిన లక్షల గోపికలచే చూడబడినవీ, అమృత వర్షం వలే మనోహరములైనవీ, రాధ ముఖ చంద్రబింబంలో చిగురులెత్తునవీ అయిన శ్రీకృషణ కటాక్ష తరంగములు మనకు క్షేమము కలిగించుగాక.

**||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే ముగ్ధమధుసూదనో నామ తృతీయస్సర్గ||**




# చతుర్ధ: స్సర్గ: - స్నిగ్ధ మధుసూదన:

**శ్లో. యమునా తీర వానీర నికుంజే మంద మాస్థితం**
**ప్రాహ ప్రేమ భరోద్భ్రాంతం మాధవం రాధికా సఖీ**

శ్రీకృష్ణుడు యమునానదీ తీరంలోని ప్రబ్బలి చెట్ల పొదరింటిలో నిశ్శబ్దంగా, నిరాశగా కూర్చొని వున్నాడు. రాధ యందలి అనురాగముతో చంచలుడై ఆమెనే ధ్యానిస్తూ కూర్చున్నాడు. అతన్ని రాధ చెలికత్తె కలుసుకొని ఇలా అంటున్నది.

**అష్టపది 8**

- **హరివల్లభాశోక పల్లవ: కర్ణాట రగైక తాళీ తాళాభ్యాం గీయతే**

**నిందతి చందనమిందుకిరణమను విందతి ఖేదమధీరం**
**వ్యాళనిలయ మిళనేన గరళమివ కలయతి మలయ సమీరం**
**మాధవ మనసిజ విశిఖ భయాదివ భవదవనయా త్వయి లీనా**
**సా విరహే తవ దీనా (ధృవం)**

**అవిరళ నిపతిత మదన శరాదివ భవదవనాయ విశాలం**
**స్వహృదయ మర్మణి వర్మ కరోతి సజల నళినీదళజాలం**

**కుసుమ విశిఖ శర తల్పమనల్ప విలాస కలా కమనీయం**
**వ్రతమివ తవ పరిరంభ సుఖాయ కరోతి కుసుమ శయనీయం**





**వహతి చ వలిత విలోచన జలధర మానన కమలముదారం**

**విధుమివ వికట విధుంతుద దంత దళన గలితామృతధారం**

**విలిఖతి రహసి కురంగ మదేన భవంతమసమ శర భూతం**

**ప్రణమతి మకరమధో వినిధాయ కరే చ శరం నవ చూతం**

**ధ్యాన లయేన పుర: పరికల్ప్య భవంతిమతీవ దురాపం**

**విలపతి హసతి విషీదతి రోదితి చంచతి ముంచతి తాపం**

**ప్రతిపదమిదమపి నిగదతి మాధవ ! తవ చరణే పతితాఅహం**

**త్వయి విముఖే మయి సపది సుధానిధిరపి తనుతే తను దాహం**

**శ్రీ జయదేవ భణిత మిదమధికం యది మనసా నటనీయం**

**హరి విరహాకుల పల్లవ యువతి సఖీ వచనం పఠనీయం**

కృష్ణా ! నీ విరహము వలన దైన్యము చెందిన రాధ, మన్మధుని పుష్పబాణములకు భయపడని నీలో దాక్కుంటున్నది.

చందన గంధమును నిందిస్తున్నది. చంద్రకిరణాలను దూషిస్తున్నది. మలయ పర్వతము పఈ నుండి వచ్చు మలయమారుతమును విషంగా భావించి బాధపడుతున్నది.

అంతులేకుండా తనపఈ వచ్చి పడుతున్న మన్మధ బాణాలు తన హృదయంలో వున్న నీకు తాకుతాయేమో, బాధిస్తాయేమో అనే భయంతో తన వక్షస్తలాన్ని పెద్దపెద్ద తామరాకులతో దట్టంగా కప్పుకొని, కవచంగా చేసికొంటున్నది.





నీ ఆలింగన సుఖమును కాంక్షించినదై మదన బాణములతో అమర్చిన తల్పం మీద పడుకుని వ్రతమొనర్చుదాని వలె సకల కళా కమనీయమైన కుసుమ శయ్యపై శయనించినది.

రాధ, నీ విరహ బాధచే మేఘములవలే కన్నీళ్ళు కురియు కన్నులతో, వికటములైన తన దంతములతో రాహువు కొరికిన చంద్రునివలే నున్న తన ముఖ కమలము నుండి అమృతధారలు కురియుచున్నవా అన్నట్లు వున్నది.

రహస్యంగా రాధ కస్తూరితో నిన్ను మన్మధ రూపంలో చిత్రిస్తున్నది. వాహనముగా మొసలిని, చేతిలో లేత మామిడి చిగురు బాణాలను ఆచిత్రమున జేర్చి, “మదనా ! నన్ను వేధించకుము” అని వేడుకొంటున్నది.

రాధ భరించరాని వేదనతో, నీవు తనముందు వున్నావని భావించుకొని విలపిస్తున్నది, వెర్రిగా నవ్వుతున్నది, విషాదం పొందుతున్నది, రోదిస్తున్నది, పరిగిడుతున్నది, నిన్ను ధ్యానిస్తూ తన సంతాపాన్ని మరచిపోవడానికి ప్రయత్నిస్తున్నది.

‘మాధవా ! నేను నీ పాదాలపై పడ్డాను. నీవు నాకు విముఖుడవు కావడం వల్ల చంద్రుడు సైతం నా శరీరాన్ని తపింపజేస్తున్నాడు” అని రాధ అడుగడుగుకూ గొణుకుచున్నది.

భక్తులారా ! జయదేవ కవి రచించిన ఈగీతం మీ మనస్సున నటింప తగినది. హరి విరహముచే వ్యాకులత చెందిన రాధయొక్క చెలికత్తె వాక్యము పఠింపదగినది.

**శ్లో. ఆవాసో విపినాయతే ప్రియ సఖీ మాలాపి జాలాయతే**

**తాపోపి శ్వసితేన దావదహన జ్వాల కలాపాయతే**

**సాపి త్వద్విరహేణ హంత ! హరిణీ రూపాయతే హా ! కథం**

**కందర్పోపి యమాయతే విరచయన్ శార్దూల విక్రీడితం**

కృష్ణా! నీ విరహంతో రాధ అడవిలోనే నివసిస్తోన్నది. చెలికత్తెలు కూడా ఆమెకు బంధనాలయ్యారు. వేడి నిట్టూర్పులు కార్చిచ్చు వలే కాలుస్తున్నాయి. మన్మధుడు పులి వలే క్రీడిస్తూ యముని వలే వున్నాడు. ఇంక ఆమె ఎలా జీవిస్తుంది?

**అష్టపది 9**

- **స్నిగ్ధ మధుసూదన రాసావలయ: దేశాఖ్య రాగైక తాళీ తాళాభ్యాం గీయతే**

**స్తన వినిహితమపి హారముదారం**
**సా మనుతే కృశా తనురివ భారం**
**రాధికా కృష్ణ ! రాధికా**
**రాధికా తవ విరహే కేశవ (ధృవం)**

**సరస మసృణమపి మలయజ పంకం**
**పశ్యతి విషమివ వపుషి సశంకం**

**శ్వసిత పవనమనుపమ పరిణాహం**
**మదన దహనమివ వహతి సదాహం**

**దిశి దిశి కిరతి సజల కణజాలం**
**నయన నళినమివ విగళిత నాళం**





---

**నయన విషయమపి కిసలయ తల్పం**

**కలయతి విహిత హుతాశ వికల్పం**

**త్యజతి న పాణి తలేన కపోలం**

**బాల శశినమివ సాయమలోలం**

**హరిరితి హరిరితి జపతి సకామం**

**విరహ విహిత మరణేన నికామం**

**శ్రీ జయదేవ భణితమితి గీతం**

**సుఖయతు కేశవ పదముపనీతం**

కేశవా ! రాధికా కృష్ణా! రాధ నీ విరహం లో కృశించిన శరీరం గలదైనది కనుక తన స్తనములపై గల హారమును భారముగా భావిస్తున్నది.

సరసమై, మసృణమైన చందన లేపమును కూడా విషం వలె భయంగా శంకతో చూస్తున్నది. సుదీర్ఘమైన తన నిట్టూర్పు గాడ్పును విరహ తాపం వలన మదనాగ్ని వలే బాధిస్తున్నది. జలకణములతో కూడి తూడు విరిగిన కమలము వంటి నేత్రములతో అన్ని దిక్కులకూ చూస్తున్నది.

చిగురుటాకు శయ్య కన్నులకు కనిపిస్తున్ననూ, దానిని అగ్నిశయ్యతో సమంగా భావిస్తోంది. సాయంకాల బాలచంద్రుని వలె వున్న తన కపోలమును తన చేతిలో ఉంచుకొని కదలుచున్నది.

వియోగ బాధతో మరణించుచున్న దానివలే ఆఖరు మాటగా హరీ ! హరీ ! అని ఎంతో అభిలాషతో జపిస్తున్నది.

ఈవిధంగా కేశవ పదములను సమర్పించిన జయదేవ కవి గీతము శ్రోతలకు, గాయకులకు సుఖము నొసంగుగాక !

**శ్లో. సా రోమాంచతి సీత్కరోతి విలపత్యుత్కంపతే తామ్యతి**
**ధ్యాయత్యుద్భ్రమతి ప్రమీలతి పతత్యుద్యాతి మూర్ఛత్యపి**
**ఏతాపత్యతను జ్వరే వర తనుర్జీవేన్న కిం తే రసాత్**
**స్వర్వైద్యప్రతిమ ! ప్రసీదసి యది త్యక్తోన్యథా హస్తక:**

రాధ గగ్గుర్పడుతున్నది. చీత్కారము చేయుచున్నది. విలపించుచున్నది. వణుకుచున్నది. బాధపడుచున్నది. నినె ధ్యానిస్తున్నది. ఇటూఅటూ తిరుగుతున్నది. ఏవో శృంగార చేష్టలు గుర్తుకు వచ్చి కనులు మూసుకుంటున్నది. శరీరంలో శక్తిలేక కింద పడిపోతున్నది. మళ్ళీ మెల్లగా లేస్తున్నది. మూర్ఛిల్లుతున్నది. స్వర్గంలోని దేవతలతో సమానమైన ఓ కృష్ణా ! ఇలాంటి మన్మధ జ్వరంలో నీవు ప్రసన్నుడవైన యెడల ఆ సుందర దేహము గల రాధ నీ శృంగార రసము వలన జీవించదా? నీవు దయదలచకున్న యెడల చేతితో సంజ్ఞలు చేసే శక్తి కూడా కోల్పోగలదు. మాట్లాడే శక్తి ఎట్లాగూ లేదు. ఇప్పటికైనా ప్రసన్నుడవు కాకపోతే నీకన్న కఠినుడైన యముడు మరొకడు వుండడు.

**శ్లో. స్మరాతురాం దైవత వైద్య హృద్య**
**త్వదంగ సంగామృత మాత్ర సాధ్యం**
**నివృత్త బాధం కురుషే న రాధాం**
**ఉపేంద్ర ! వజ్రాదపి దారుణోఒసి**





దేవతల వైద్యుల వలే హృద్యుడవైన గోపాలా ! మదనునిచే బాధింపబడుతూ, నీ శరీర సాంగత్యమనే అమృతమాత్రమునే రోగ నివారణ సాధ్యముగాన, రాధను బాధ నుండి విముక్తి కలిగించనియెడ నీవు నీవు వజ్రము కన్నా కఠినుండవు అని అనిపించుకొనగలవు.

**శ్లో. కందర్ప జ్వర సంజ్వరాతుర తనోరాశ్చర్యమస్యాశ్చిరం**
**చేతశ్చందన చంద్రమ: కమలినీ చింతాసు సంతామ్యతి**
**కింతు క్లాంతి వశేన శీతల తరం త్వామేకమేవ ప్రియం**
**ధ్యాయంతీ రహసి స్థితా కధమపి క్షీణా క్షణం ప్రాణితి**

కామ జ్వర సంతప్త శరీరము గల రాధ మనస్సు – చందనము, చంద్రుడు, తామర తీగను సైతం సహించకున్నది. ఇవి ఆమెకు శీతలత్వమును ఈయజాలవు. ఆశ్చర్యము. అయిననూ, అలసటతో ఒంటరిగా ఉన్న ప్రియుడవైన నిన్ను ఒక్కడినే అన్నిటికంటే చల్లనివానిగా స్మరణజేస్తూ, కృశించియూ ఎలాగో క్షణ కాలం ప్రాణంతో వున్నది.

**శ్లో. క్షణమపి విరహ: పురా న సేహే**
**నయన నిమీలన ఖిన్నయా యయా తే**
**శ్వసితి కధామసా రసాల శాఖాం**
**చిర విరహేణ విలోక్య పుష్పితాగ్రాం**

పూర్వం నీవూ రాధా కలసి వున్నప్పుడు కూడా కన్నులు మూసి తెరచినంతనే కలిగే విరహాన్ని సైతం సహించగలిగేది కాదు. అట్టి రాధ చిరకాల విరహం వల్ల పుష్పితాగ్రములు గల తీయ మామిడి కొమ్మలను జూచి ఈ వసంతములో ఎట్లు జీవించును?



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

**శ్లో. వృష్టి వ్యాకుల గోకులావన రసాదుద్ధృత్య గోవర్ధనం**
**బిభ్రద్వల్లవ వల్లభభి రధికానందాచ్చిరం చుంబిత:**
**దర్పేణైవ తదర్పితాధర తటీ సిందూర ముద్రాంకితో**
**బాహుర్గోపతనో స్తనోతు భవతాం శ్రేయాంసి కంస ద్విష:**

కుండపోతగా ఇంద్రుడు కోపంతో వర్షం కురిపిస్తున్నప్పుడు, భయపడిని గోకులమును రక్షించుటకు గోవర్ధన పర్వతమును పైకెత్తిన బాహువును, గొల్లభామలు ఆనందంతో ముద్దు పెట్టుకుంటూ వుండగా వారి సిందూర వర్ణ రంజితములైన పెదవుల ముద్రలు పడిన శ్రీకృష్ణ పరమాత్మ బాహువు మీకు శ్రేయములను కలుగజేయుగాక !

**||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే స్నిగ్ధ మధుసూదనోనామ చతుర్థస్సర్గ:||**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

# పంచమ: సర్గ: - సాకాంక్ష పుండరీకాక్ష:

**శ్లో. అహమిహ నివసామి యాహి రాధాం**
**అనునయ మద్వచనేన చానయేధా:**
**ఇతి మధురిపుణా సఖీ నితుక్తా**
**స్వయమిదమేత్య పునర్జగాద రాధాం**

నేను ఈ పూతీగల పొదలో వుంటాను. నీవు వెళ్ళి రాధను అనునయించి నామాటగా చెప్పి, నేను రమ్మన్నానని కోరి తీసికొని రమ్ము ! ఈ రకంగా శ్రీకృష్ణునిచే నియమింపబడిన సఖి రాధవద్దకు వచ్చి ఇలా అంటున్నది.

**అష్టపది 10**

- **హరిసముదయ గరుడపద: దేశవరాళి రాగేణ రూపక తాలేన గీయతే**

**వహతి మలయ సమీరే మదన ముపనిధాయ**
**స్ఫుతి కుసుమ నికరే విరహి హృదయ దళనాయ**
**తవ విరహే వనమాలీ సఖి! సీదతి, రాధే (ధృవం)**

**దహతి శిశిర మయూఖే మరణమనుకరోతి**
**పతతి మదన విశిఖే విలపతి వికలతరోఽతి**

**ధ్వనతి మధుప సమూహే శ్రవణమపిదధాతి**
**మనసి కలిత విరహే నిశి నిశి రుజముపయాతి**





---

**వసతి విపిన వితానే త్యజతి లలిత ధామ**

**లుఠతి ధరణి శయనే బహు విలపతి తవ నామ**

**రణతి పికసమవాయే ప్రతిదిశ మనుయాతి**

**హసతీ మనుజనిచయే విరహ మపలపతి నేతి**

**స్ఫురతి కలరవరావే స్మరతి మణిత మేవ**

**తవ రతిసుఖవిభవే గణయతి సుగుణ మతీవ**

**త్వదభిధశుభమాసం వదతి నరి శృణోతి**

**తమపి జపతి సరసం యువతిషు న రతి ముపైతి**

**భణతి కవి జయదేవే విరహ విలసితేన**

**మనసి రభస విభవే హరిరుదయతు సుకృతేన**

మదనుడు వెంట వుండగా, మలయ మారుతం వీస్తుండగా, వికసించిన పూవులు విరహి జనుల హృదయాలను వేధిస్తుంటే, సఖీ! నీ విరహంతో**,** వనమాలను ధరించిన కృష్ణుడు బాధపడుచున్నాడు.

చల్లని కిరణాల చందమామ విరహంతో దహించుచుండగా మృత్యువును అనుసరిస్తున్నాడు. మదన బాణాలవలన వికలమైన మనస్సు కలవాడై విలపిస్తున్నాడు.

తుమ్మెదలు ఝుంకారం చేస్తుంటే దానిని భరించలేక చెవులు మూసుకొంటున్నాడు. ప్రతి రాత్రి విరహ బాధతో రోగగ్రస్తుడౌతున్నాడు.

అరణ్యాలలో నివసిస్తున్నాడు. లలితమైన తన గూహాన్ని వదలినాడు. నేలపై దొర్లుతున్నాడు. అనేక విధాలుగా నిన్నే పిలుస్తూ విలపిస్తున్నాడు.

కోయిలల గుంపు కూయుచుంటే, అన్ని దిక్కులా పిచ్చివానివలే పరిగెడుతున్నాడు. అందరూ నవ్వుతారేమో అని తన విరహాన్ని దాచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

కవోతముల ధ్వనిని కూడా నీతో జరిపిన రతి ధ్వనిగానే భావిస్తున్నాడు. ఆ రతి సుఖ వైభవాన్ని బాగా గుర్తుచేసికొంటున్నాడు.

నీ శుభ మాసమును అందరూ చెప్పుకొంటుంటే, ఆనందంతో వింటున్నాడు. ఆ రాధా మాసమునే ఎల్లప్పుడూ మననం చేసికొంటున్నాడు. ఇతర యువతులతో అనురాగాన్ని కోరుకోవడం లేదు.

శ్రీకృష్ణుని విరహవిలాసాలను జయదేవ కవి వచించగా విని పాడెడి ఉత్సాహం గలవారి సుకృతం వల్ల వారి మనసులలో హరి వుదయించుగాక.

**శ్లో. పూర్వం యత్ర సమం త్వయా రతి పతేరసాదితా: సిద్ధయ:**
**తస్మిన్నేవ నికుంజ మన్మధ మహా తీర్థే పునర్మాధవ:**
**ధ్యాయంస్త్వామనిశం జపన్నపి తవైవాలాప మంత్రావళీం**
**భూయస్త్వ్కుచ కుంభ నిర్భర పరీరంభామృతం వాంచతి**

మన్మధ సుఖం నీతో పూర్వం ఎక్కడైతే లభించిందో ఆ మహాతీర్థంలో మాధవుడు మళ్ళీ ఎల్లప్పుడూ నిన్నే తలచుచూ, నీ పలుకుల మంత్రాలను జపిస్తూ నీ కుచ కుంభముల కౌగిలైంతల అమృతాన్ని వాంచిస్తున్నాడు.

**అష్టపది 11**





- సాకాంక్ష పుండరీకాక్షోత్కంఠా మధుర: ఘూర్జరీ రాగేణ ఏకతాళేన గీయతే

రతి సుఖ సారే గతమభిసారే మదన మనోహర వేశం
న కురు నితంబిని! గమన విళంబన మనుసర తం హృదయేశం
ధీర సమీరే యమునా తీరే వసతి వనె వనమాలీ
గోపీ పీనపయోధర మర్దన చంచల కరయుగశాలీ (ధృవం)

నామ సమేతం కృత సంకేతం వాదయతే మృదు వేణుం
బహు మనుతే నను తే తను సంగత పవన చలితమపి రేణుం

పతతి పతత్రే విచలతి పత్రే శంకిత భవదుపయానం
రచయతి శయనం సచకితనయనం పశ్యతి తవ పంధానం

ముఖరమధీరం త్యజ మంజీరం రిపుమివ కేళిషు లోలం
చల సఖి! కుంజం సతిమిరపుంజం శిలయ నీల నిచోళం

ఉరసి మురారేరుపహిత హారే ఘన ఇవ తరళ బలాకే
తటిదివ పీతే! రతి విపరీతే రాజసి సుకృత విపాకే

విగళిత వసనం పరిహృత రశనం ఘటయ జఘనమపిధానం
కిసలయ శయనే పంకజ నయనే! నిధిమివ హర్ష నిధానం

హరిరభిమానీ రజనిరిదానీమియమపి యాతి విరామం
కురు మమ వచనం సత్వర రచనం పూరయ మధు రిపు కామం





**శ్రీ జయదేవే కృత హరి సేవే భణతి పరమ రమణీయం**

**ప్రముదిత హృదయం హరిమతిసదయం నమత సుకృత కమనీయం**

మంచి పిరుదులు గల రాధా! రతి సుఖసారమైన స్థానంలో మదనమైన మనోహర రూపం గల ఆ హరిని కలుసుకొనుటకు వెళ్ళు. ఆలసింపకుము. గోపికల పయోధరములను మర్దించుచు, పిల్లగాలులు వీచే యమునానదీ తీరంలో వనమాలి ఉన్నాడు.

వేణువు మీద నీ పేరుతో పాడుతూ తానున్న చోటును గుర్తుజేస్తున్నాడు. నీ శరీరాన్ని తాకి ఎగిరిన ధూళిని సైతం గొప్పవిగా భావిస్తున్నాడు.

పక్షి ఈక పడినను, ఆకులు కదలినను, నువ్వు వచ్చావని అనుకొని నీకు శయ్యని తయారుచేస్తున్నాడు. చకిలితమైన కన్నులతో నీకోసం దారితెన్నులు కాస్తున్నాడు.

రతిక్రీడలో చాలా చప్పుడు చేసే నీ కాలి గజ్జలను తీసివేయుము. చీకటితో నిండిన పొదరింటికి నల్లని వస్త్రం కప్పుకొని వెళ్ళుము.

బంగారువన్నెగల రాధా! నీ పుణ్యము వలన ఉపరతి జరుపు నప్పుడు, నీ మెడలోని ముత్యాల హారం కృష్ణుని వక్షస్థలంపై పడుతుంటే అది తెల్లని పాల పక్షులు కలిగిన నల్లని మేఘం వలె, నీవు మేఘం పై మెరుపు లాగా వెలుగుతావు.

ఓ విశాల నేత్రాలు గల రాధా! జారిపోయిన చీరతో, నగ్నమైన మొలతో ఆనందాన్ని కలిగించే నీ శరీరాన్ని లేత ఆకుల శయనము పై వుంచుము.

హరి అభిమానధనుడు. ఆలశ్యం చేయకుము. రాత్రి పూర్తి కాబోతున్నది. త్వరగా పొమ్ము. నా మాట విని స్వామి కోరిక తీర్చుము.

హరి యొక్క సేవ జేయు జయదేవ కవి గీతమును రమణీయంగా పాడగా, ఎంతో దయామయుడు, మంచి పాటలకు పరవశించేవాడు అయినట్టి హరికి ఆనందమయమగు హృదయాలతో మ్రొక్కండి.

**శ్లో. వికిరతి ముహు: శ్వాసానాశా: పురో ముహురీక్షతే**
**ప్రవిశతి ముహు: కుంజం గుంజన్ముహుర్బహు తామ్యతి**
**రచయతి ముహు: శయ్యాం ప్ర్యాకులం ముహురీక్షతే**
**మదన కదన క్లాంత; కాంతే! ప్రియస్తవ వర్తతే**

రాధా, నీ స్వామి వేడి నిట్టూర్పులు విడుచుచున్నాడు. నీ రాకకై ఆత్రుతతో ఎదురుచూచుచున్నాడు. నీ కోసమై వెదుకుచున్నాడు. తపనతో నీ కోసం శయనమును తయారుచేస్తున్నాడు. నీ కోసం వ్యాకులత చెందుతున్నాడు. మదన కదనం కొరకు పరితపించుచున్నాడు.

**శ్లో. త్వద్వామ్యేన సమం సమగ్రమధునా తిగ్మాంశు రస్తంగతో**
**గోవిందస్య మనోరథేన చ సమం ప్రాప్తం తమ: సాంద్రతాం**
**కోకానాం కరుణ స్వనేన సదృశీ దీర్ఘా మదభ్యర్థనా**
**తన్ముగ్ధే! విఫలం విలంబనమసౌ రమ్యో~భిసారక్షణ:**

నీ వక్ర చేష్టల వలే సూర్యుడు ఇప్పుడే అస్తమించాడు. గోవిందుని విచారమైన మనస్సు వలే చీకటి చిక్కగా క్రమ్మింది. చక్రవాక పక్షుల దీనస్వరములవలే దీర్ఘమైన నా మన్ననను వినుము. ఓ ముగ్ధమైనదానా, ఆలస్యం సరికాదు. వెళ్ళడానికి ఇదే సరైన సమయం.

**శ్లో. సా మాం ద్రక్ష్యతి వక్ష్యతి స్మర కథాం ప్రత్యంగమాలింగనై:**
**ప్రీతిం యాస్యతి రంస్యతే సఖి! సమాగత్యేతి చింతాకుల:**

**స త్వాం పశ్యతి వేపతే పులకయత్యానందతి స్వేదతి**
**ప్రత్యుద్గచ్ఛతి మూర్ఛతి స్థిర తమ: పుంజే నికుంజే స్థిత:**

రాధ, తనను చూచినంతనే రమ్యమైన కథలు చెబుతుందని, ఆసాంతం ఆలింగనం చేసికొని ఆనందిస్తుందని, తనతో క్రీడిస్తుందని కృష్ణుడు అనేక ఆలోచనలతో నీకై ఎదురుచూస్తున్నాడు. చీకటిగా ఉన్న ఆ పొదరింట్లో ఆ హరి ఉన్నాడు. విరహ బాధతో తపిస్తున్నాడు, సంతోషిస్తున్నాడు, చెమటతో తడిసినాడు, మూర్ఛపోతున్నాడు.

**శ్లో. అశ్లేషాదను చుంబనాదను నఖోల్లేఖాదను స్వాంతజ**
**ప్రోద్బోధాదను సంభ్రమాదను రతారంభాదను ప్రీతయో**
**అన్యార్థం గతయోర్భ్రమాన్మిళితయో: సంభాషణైర్జానతో:**
**దంపతోరిహ కో న కో న తమసి వ్రీడా విమిశ్రో రస:**

కౌగులించుకొనుటతో, చుంబించుటతో, గోళ్ళతో గీయుటతో, కామోద్రేకంతో, రతికేళితో, ఆనందిస్తూ, కటిక చీకటిలో ఒకరి నొకరు గుర్తించక రతి అంతములో తము భార్యాభర్తలుగా గుర్తించి తోడుదొంగలై సిగ్గుపడుచున్నారు.  ఇటువంటి లజ్జామిళిత రాత్రులలో ప్రాదుర్భవించని రసమేదీ లేదు!

**శ్లో. స భయ చకితం విన్యస్యంతీం దృశౌ తిమిరే పధి**
**ప్రతితరు ముహు: స్థిత్వా మందం పదాని వితన్వతీం**
**కధమపి రహ: ప్రాప్తామంగైరనంగ తరంగిభి:**
**సుముఖి! సుభగ: పశ్యన్సత్వాముపైతు కృతార్ధతాం**

ఓ సుముఖీ! చీకటిలో ఏమీ కనబడక భయంతో, బెదురు చూపులతో మాటిమాటికీ ఆగుతూ మెల్లిగా నడచుచూ వున్న మదన తరంగాలవంటి అవయవాలు గల నిన్ను ఎలాగో గమనించి, సుందరుడైన స్వామి ఆనందించుగాక.

**శ్లో. రాధా ముగ్ధ ముఖారవింద మధుప స్త్రైలోక్యమౌళిస్థలీ**
**నేపధ్యోచిత నీల రత్నమవనీ భారావరారాంతక:**
**స్వచ్ఛందం వ్రజ సుందరీ జన మనస్తోష ప్రదోషోదయ:**
**కంస ధ్వంసన ధూమ కేతురవతు త్వం దేవకీ నందన:**

రాధ యొక్క ముఖారవిందమునకు తుమ్మెదవంటివాడు, మూడు లోకాల తలలపై కిరీటానికి అలంకారమైన నీల రత్నమునూ, లోకానికి భారమైన రాక్షసులకు యముడునూ, గోపాంగనల మనస్సులకు ఆనందాన్ని ఇచ్చు సాయంసంధ్య వంటి వాడు, కంసుని వధించిన ధూమకేతువు అయిన దేవకీ నందనుడు కాపాడుగాక.

**||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే అభిసారికావర్ణనే సాకాంక్షపుండరీకాక్షో నామ పంచమస్సర్గ:||**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

## షష్ఠ: స్సర్గ: - సోత్కంఠ వైకుంఠ:

**శ్లో. అధ తాం గంతుమశక్తాం చిరమనురక్తాం లతా గృహే దృష్ట్వా**

**తచ్చరితం గోవిందే మనసిజ మందే సఖీ ప్రాహ**

గోవిందుని కడకు వెళ్ళుటకు కూడా కదలలేని రాధ, పొదరింటి యందే కృష్ణునితో క్రీడించ వలెనని కోరుచున్నది. సఖి ఈ విషయము కృష్ణునితో చెప్పెను.

**అష్టపది 12**

- ధన్య వైకుంఠ కుంకుమం గుణకరీ రాగేన రూపక తాలేన గీయతే గుండక్రియా రాగం, రూపక తాలం

**పశ్యతి దిశి దిశి రహసి భవంతం**

**తదధర మధుర మధూని పిబంతం**

**నాధ! హరే! జగన్నాధ! హరే**

**సీదతి రాధా వాస గృహే (ధ్రువం)**

**త్వదభిసరణ రభసేన వలంతీ**

**పతతి పదాని కియంతీ చలంతీ**

**విహిత విశద బిస కిసలయ వలయా**

**జీవతి పరమిహ తవ రతి కలయా**

**ముహురవలోకిత మండన లీలా**

**మధురిపు రహమితి భావన శీలా**

**త్వరితముపైతి న కథమభిసారం**

**హరిరితి వదతి సఖీ మనువారం**

**శ్లిష్యతి చుంబతి జల ధర కల్పం**

**హరిరుపగత ఇతి తిమిరమనల్పం**

**భవతి విలంబిని విగళిత లజ్జా**

**విలపతి రోదితి వాసక సజ్జా**

**శ్రీ జయదేవ కవే రిదముదితం**

**రసిక జనం తనుతా మతిముదితం**

హే నాథా! హరే! జగన్నాథ! పొదరింటిలో రాధ నీకొరకు విరహవేదన చెందుతోంది. పర స్త్రీల అధరామృతమును రహస్యంగా గ్రహిస్తున్న నీ కోసం అన్ని దిక్కులా వెదుకుతున్నది. నీ వద్దకు రావలెనని కోరికతో ముందుకు అడుగులు వేస్తున్నది. నడవ లేక, విరహవేదనతో పడిపోతున్నది. లేతపైన తామర తూడుల కంకణములు ధరించి, నీతో ఇంతకు ముందు జరిపిన రతిక్రీడనలు గుర్తుకు తెచ్చుకుంటూ ఈ అరణ్యంలో జీవిస్తున్నది.

తన అలంకారమును మాటిమాటికి చూచుకుంటూ, తనను తానే కృష్ణునిగా భావిస్తున్నది. సఖిని మాటిమాటికి రతిక్రీడకై హరి ఎందుకు రాలేదని అడుగుతున్నది. చీకటినే హరిగా భావించి కౌగిలించుకొని ముద్దుపెట్టుకుంటున్నది. నీకోసం ముస్తాబై రాధ ఎదురు చూస్తున్నది. నీ రాక ఆలస్యంతో, సిగ్గు విడచి రోదిస్తున్నది.

శ్రీ జయదేవ కవినుండి వెలువడిన ఈ గీతం రసికులకు సంతోషం గలిగించుగాక.

**శ్లో. విపుల పులక పాళి: స్ఫీత సీత్కారమంత**
**ర్జనిత జడిమ కాకు వ్యాకులం వ్యాహరంతీ**
**తవ కితవ విధత్తేఎమంద కందర్ప చింతాం**
**రస జల నిధి మగ్నా ధ్యాన లగ్నా మృగాక్షీ**

ఓ అల్లరివాడా ! మృగనయని రాధ పులకరించిపోతూ సీత్కార శబ్దములు చేస్తున్నది. జడత్వం వల్ల వికారంతో వ్యాకులత చెందుతోన్నది. నీతో రతికేళి జరుపుతున్నట్లుగా తలచుచూ రససంద్రంలో మునుగుతున్న ది.

**శ్లో. అంగేష్వాభరణం కరోతి బహుశ: పత్రేపి సంచారిణీ**
**ప్రాప్తం త్వాం పరిశంకతే వితనుతే శయ్యాం చిరం ధ్యాయతి**
**ఇత్యాకల్ప వికల్ప తల్పరచనా సంకల్ప లీలా శత**
**వ్యాసక్తా అపి వినా త్వయా వర తనుర్నైషా నిశాం నేష్యతి**

రాధ తన అంగములను ఆభరణములతో అలంకరించుకుంటున్న ది. ఆకులు కదిలినా నీవు వచ్చావని అనుకుంటున్నది. శయనశయ్యను అలంకరిస్తున్నది. చాలా కోరికతో నిన్ను ధ్యానిస్తున్న ది. నీవు దగ్గరలేక పోవడంతో రాత్రి గడవుటలేదు.





శ్లో. కిం విశ్రామ్యసి కృష్ణభోగిభవనే భాండీరభూమీరుహి:

బ్రాత:! యాహి న దృష్టి గోచరమిత: సానంద నందాస్పదం

రాధాయా వచనం తదధ్వగ ముఖాన్నందాంతికే గోపతో

గోవిందస్య జయంతి సాయమతిధి ప్రాశస్త్య గర్భా గిర:

||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే సోత్కంఠ వైకుంఠ: నామో షష్టస్సర్గ:||

# సప్తమ స్సర్గ: - నాగర నారాయణ:

**శ్లో. అత్రాంతరే చ కులటా కుల వర్త్మ పాత**

**సంజాత పాతక ఇవ స్ఫుట లాంచన శ్రీ:**

**బృందావనాంతర మదీపయ దంశు జాలై:**

**దిక్సుందరీ వదన చందన బిందురిందు**

రాధ విరహబాధను వివరిస్తున్నప్పుడు చంద్రుడు ఉదయించాడు. స్త్రీల దారికి అడ్డురావడం కారణంగా పాప కళంకం నల్ల మచ్చగా కనిపిస్తుండగా, చంద్రుడు తూర్పు దిక్కు అనే స్త్రీ ముఖం పై చందనపు బొట్టు లాగా, తన యొక్క కిరణాలను బృందావనంలో విస్తరింపజేసాడు.

**శ్లో. ప్రసరతి శశ ధర బింబే**

**విహిత విలంబే చ మాధవే విధురా**

**విరచిత వివిధ విలాపం**

**సా పరితాపం చకారోశ్చై:**

చంద్రోదయం మూలంగా రహస్యంగా కలుసుకోవడం కుదరదు గనుక, కృష్ణుడు తన వద్దకు ఇంకా రానందుకు రాధ చాలా బాధపడినది.

**అష్టపది 13**

- **నాగర నారాయణ రాసావలయ: మాలవరాగ యతి తాళాభ్యం గీయతే**

**కథిత సమయేపి హరిరహహ న యయౌ వనం**

**మమ విఫలమిద మమలరూపమపి యౌవనం**

**యామి హే! కమిహ శరణం**

**సఖీ జన వచన వంచితాహం   (ధ్రువం)**

**యదనుగమనాయ నిశి గహనమపి శీలితం**

**తేన మమ హృదయమిద మసమశర కీలితం**

**మమ మరణమేవ వరమితి వితధ కేతనా**

**కిమిహ విషహామి విరహానల మచేతనా**

**మా మహహ! విధురయతి మధుర మధు యామినీ**

**కాపి హరిమనుభవతి కృత సుకృత కామినీ**

**అహహ! కలయామి వలయాది మణి భూషణం**

**హరి విరహ దహన వహనేన బహు దూషణం**

**కుసుమ సుకుమార తను మతనుశర లీలయా**

**స్రగపి హృది హంతి మా మతివిషమ శీలయా**

**అహమిహ హి నివసామి న విగణిత వేతసా**

**స్మరతి మధుసూదనో మామపి న చేతసా**

**హరి చరణ శరణ జయదేవ కవి భారతీ**

**వసతు హృది యువతిరివ కోమల కలావతీ**

చెప్పిన సమయానికి శ్రీహరి రాలేదు.  నా సొగసు, వయసూ వృధ అయినవి కదా.  నా సఖీజనుల వలన వంచింపబడినాను.  ఇప్పుడు ఎవరిని శరణు వేడెదను?

వానికోసం చీకటిలో వెదికాను.  నా స్వామి లేకపోవుటచే నాలో మన్మధ బాణాలు గుచ్చుకుంటున్నవి. కృష్ణుడు లేకుండా ఈ వ్యర్ధ స్థలంలో అచేతనురాలనై ఈ విరహ బాధను ఎలా సహించగలను? మరణమే నాకిక శరణ్యము.

మధురమైన ఈ వసంత రాత్రి నన్ను వేధిస్తున్నది.  ఎంతో పుణ్యం చేసికొన్న మరొక స్త్రీ శ్రీహరి ని అనుభవించుచున్నది.

హరి విరహాగ్నిలో దహించబడుతున్న నాకు ఈ మణిభూషణములతో పని లేదు. పుష్పముల వలే కోమలమైన నా తనువును నా ఎదపైని పూదండ మన్మధ బాణం వలే బంధిస్తున్నది.

అనేకములైన చెట్లు గల పొదరింటిలో నేను విరహంతో వున్నాను.  మధుసూదనుడు నన్ను తలచుటకూడా లేదు.

కోమల కలావతియైన యువతి వలే హరి చరణముల జేరిన జయదేవ భారతి, మీ హృదయములందు వసించుగాక.

**శ్లో. తత్కిం కామపి కామినీమభిసృత:! కిం వా కలా కేళిభి:**

**బద్ధో బంధుభి! రంధకారిణి వనాభ్యర్ణే కి ముద్భ్రామ్యతి**

**కాంత: క్లాంతమనా మనాగపి పథి ప్రస్థాతుమేవాక్షమ:**
**సంకేతీకృత మంజువంజుళ లతా కుంజేపి యన్నాగత:**

కృష్ణుడు మరియొక కామినితో తిరుగుతున్నాడా? బంధువులైన గోపికల కలాకేళీ లో చుక్కుకొన్నాడా? ఈ చీకటి కీకారణ్యంలో తిరుగుతున్నాడా?

ఈ పొదరింటికి ఇంకా రాలేదు. నా వియోగ బాధను తాళలేక నడవలేకున్నాడా?

**శ్లో. అధాగతాం మాధవమంతరేణ**
**సఖీమియం వీక్ష్య విషాద మూకాం**
**విశంకమానా రమితం కయాఅపి**
**జనార్ధనం దృష్టవ దేత దాహ**

శ్రీకృష్ణుడు వెంట లెకుండానే సఖి రాగా, విషాదంతో నోట మాట రాని ఆమెను చూచిన రాధకు, జనార్దనుడు మరొక స్త్రీతో క్రీడిస్తున్నాడని భావించింది.

**అష్టపది 14**

- **హరి రమిత చంపకశేకర: వసంత రాగ యతి తాళాభ్యాం గీయతే**

**స్మర సమరోచిత విరచిత వేశా**
**గళిత కుసుమ దర విలుళిత కేశా**
**కాపి మధురిపుణా**
**విలసతి యువతిరధిక గుణా (ధృవం)**

---

**హరి పరిరంభణ వలిత వికారా**

**కుచ కలశోపరి తరళిత హారా**

**విచలదలక లలితానన చంద్రా**

**తదధర పాన రభస కృత తంద్రా**

**చంచల కుండల దలిత కపోలా**

**ముఖరిత రశన జఘన గతి లోలా**

**దయిత విలోకిత లజ్జిత హసితా**

**బహువిధ కూజిత రతి రస రసితా**

**విపుల పులక పృధు వేపధు భంగా**

**శ్వసిత నిమీలిత వికసదనంగా**

**శ్రమ జల కణ భర సుభగ శరీరా**

**పరిపతితోరసి రతి రణధీరా**

**శ్రీ జయదేవ భణిత హరి రమితం**

**కలి కలుషం జనయతు పరిశమితం**

నాకంటే గొప్ప గుణములు కల ఒక స్త్రీ సముచితమైన వస్త్రములు ధరించి జడలో పూలతో కృష్ణునితో మన్మధ కేళి లో ఆనందిస్తున్నది. కుచకుంభములపై హారము కలిగి, హరిని కౌగిలించుటచే కామవికారాన్ని పొందినది.

చంద్రుని లాంటి ఆమె ముఖము పై ముంగురులు కదలుచుండగా, కృష్ణుని అధరపానం జేసి తన్మయత్వంలో పులకిస్తున్నది. చంచలమైన కుండలములు కపోలము పై కలది, చప్పుడు చేయుచున్న పెద్ద పిరుదులు కలది.

కృష్ణుని జూచి సిగ్గు పడుతున్నది. అనేక ధ్వనులు చేస్తూ రతిలో ఆనందిస్తూ చిరునవ్వు చిందిస్తున్నది.

పులకరింతతో వొణుకుచున్నది. కళ్ళు మూసికొని రతిలో అలసినది. కామోద్రేకంతో రమిస్తున్నది.

రతి వలన కలిగిన స్వేదము వలన తడిసిన శరీరంతో సుఖిస్తున్నది. రతి యుద్ధం తరువాత కృష్ణుని రొమ్ము పై పడుకున్నది.

జయదేవ కవి రచించిన హరి రతి క్రీడా విలాసములు, కలియుగ కలుషాలను హరించుగాక.

**శ్లో. విరహ పాండు మురారి ముఖాంబుజ**
**ద్యుతిరయం తిరయన్నపి వేదనాం**
**విధురతీవ తనోతి మనో భువ:**
**సుహృదయే హృదయే మదన వ్యధాం**

మన్మధుని మిత్రుడైన చంద్రుడిని చూస్తుంటే విరహంతో పాలిపోయిన ముఖము గల కృష్ణుడు నాకు మెదులుచున్నాడు. వాని ముఖారవిందమును చంద్రుని లో చూచి ఆనందిద్దామంటే, సఖీ, చంద్రుడే కామ వ్యధను హృదయంలో అధికం చేస్తున్నాడే!

**అష్టపది 15**

- **హరిరస మన్మధతిలక: ఘూర్జరీ రగైక తాళీ తాళాభ్యాం గీయతే**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

సముదిత మదనే రమణీవదనే చుంబన వలితాధరే

మృగమదతిలకం లిఖతి సపులకం మృగమివ రజనీకరే

రమతే యమునా పుళిన వనే విజయీ మురారిరధునా    (ధృవం)

ఘన చయ రుచిరే రచయతి చికురే తరళిత తరునాననే

కురవక కుసుమం చపలా సుషమం రతిపతి మృగకాననే

ఘటయతి సుఘనే కుచయుగగగనే మృగమదరుచి రూషితే

మణివర మమలం తారక పటలం నఖపదశశి భూషితే

జితబిసశకలే మృదుభుజయుగళే కరతల నళినీదళే

మరకత వలయం మధుకర నిచయం వితరతి హిమ శీతలే

రతి గృహ జఘనే విపులాపఘనే మనసిజ కనకాసనే

మణి మయ రశనం తోరణ హసనం వికిరతి కృత వాసనే

చరణ కిసలయే కమలానిలయే నఖమణిగణ పూజితే

బహిరపవరణం యావక భరణం జనయతి హృది యోజితే

రమయతి సుదృశం కామపి సుభృశం ఖల హలధర సోదరే

కి మఫలమవసం చిరమిహ విరసం వద సఖి! విటపోదరే

ఇహ రసభణనే కృత హరిగుణనే మధురిపు పద సేవకే

కలియుగ చరితం న వసతు దురితం కవినృప జయదేవకే





సఖీ! ఇప్పుడు విజయుడైన మురారి యమునా నది ఒడ్డున ఇసుకు తిన్నెలపై వనములో రమించుచున్నాడు.

ఒక వనిత ముఖాన్ని ముద్దు పెట్టుకొనుటకై తన వైపుకు తిప్పుకొనుచున్నాడు. ఆ ముఖం పై కస్తూరి పెడుతున్నాడు. అది ఆమెకు పులకరింత కలుగజేస్తున్నది.

సఖీ! యువకులకు చాపల్యం కలుగజేయగల ఒక యువతి యొక్క దట్టమైన అడవి వంటి కురులలో మెరుపు లాంటి పుష్పాన్ని తురుముతున్నాడు.

ఘనమైన కుచకుంభములపై కస్తూరిని ధరింపజేస్తున్నాడు. వాటిపై గోటితో గాటు పెడుతున్నాడు. ఆకాశంలో చుక్కల వలే ఆమె స్తనములను మురారి రత్నమాలతో అలంకరిస్తున్నాడు.

ఆమె భుజములు తామర తూడుల వలే వున్నాయి. అరచేతులు పద్మదళాలవలే వున్నాయి. ఆమె భుజాలు మంచు వలే చల్లగా వున్నాయి. వాటికి కృష్ణుడు మరకత మణి కంకణాన్ని తొడుగుతున్నాడు.

ఆమె పిరుదులు మన్మధుని బంగారు సింహాసనం లాగా వున్నాయి. అవి కృష్ణునికి వుద్రేకాన్ని కలిగిస్తున్నాయి. వాటిని మణుల తోరణంతో అలంకరిస్తున్నాడు.

ఆమె లేత చరణాలు లక్ష్మికి నిలయం. అవి గోళ్ళనే మణులతో పూజింపబడతాయి. వాటిని తన మనస్సులో తలచుచూ వానికి అరుణిమ గల రసాన్ని రాస్తున్నాడు.

హలధరుడు బలరాముని సోదరుడైన కృష్ణుడు అందమైన కన్నులు గల దానినే ఆరాధిస్తుంటే, సఖీ, అతనికోసం ఈ పొదరింట్లో నిష్ఫలంగా, నీరసంగా ఎదురుచూడడం వృధా కదా!

రసవంతమైన పదాలు గల గీతం తో హరి గుణగానం చేసే మధుసూదన పాదసేవకుడైన జయదేవ కవిరాజుకు కలియుగ పాపాలు అంటకుండుగాక!

**శ్లో. నాయాత: సఖి నిర్దయో యది శర్స్వం దూతి! కిం దూయసే?**
**స్వచ్ఛందం బహువల్లభ: స రమతే కిం తత్ర తే దూషణం?**
**పశ్యాద్యప్రియ సంగమాయ దయితస్యాకృష్యమాణాం గుణై:**
**ఉత్కంఠార్తి భరాదివ స్ఫుటదిదం చేత: స్వయం యాస్యతి**

దూతి గా వెళ్ళి వచ్చిన ఓ సఖీ ! నిర్దయుడూ, ధూర్తుడు నా వద్దకు రాకపోతే ఎందుకు చింతిస్తావు? అతడు ఎందరో ప్రియురాళ్ళతో రమిస్తుంటే, దానిలో నా తప్పు ఏమున్నది? అతిశయించిన కోరిక వల్లను, దు:ఖం వల్లను పగిలిన నా హృదయం ప్రియుని గుణాలచే ఆకర్షింపబడి వానితో కలియుటకు వెళ్ళుతోంది చూడు.

**అష్టపది 16**

- **నారాయణ మదనాయాస: దేశవరాళీ రాగేణ రూపక తాళేణ గీయతే**

**అనిల తరళ కువలయ నయనేన**
**తపతి న సా కిసలయ శయనేన**
**సఖీ! యా రమితా వనమాలినా (ధృవం)**

**వికసిత సరసిజ లలితముఖేన**
**స్ఫుటతీ న సా మనసిజ విశిఖేన**

**అమృత మధుర మృదుతర వచనేన**

**జ్వలతి న సా మలయజ పవనేన**

**స్థల జలరుహ రుచికర చరణేన**

**లుఠతి న సా హిమకర కిరణేన**

**శజల జలద సముదయ రుచిరేణ**

**దళతి న సా హృది విరహభరేన**

**కనక నిష రుచి శుచి వసనేన**

**శ్వసితి న సా పరిజన హసనేన**

**సకల భువనజన వర తరుణేన**

**వహతి న సా రుజ మతి కరుణేన**

**శ్రీ జయదేవ భణిత వచనేన**

**ప్రవిశతు హరి రపి హృదయ మనేన**

సఖీ! గాలికి కదలాడే పద్మాల వంటి కన్నులు గల వనమాలి తో రమించిన స్త్రీ చిగురాకుల శయ్య మీద పరితపించదు. కోమలమైన పద్మము వంటి ముఖము గల వనమాలి తో రమించిన స్త్రీ మన్మధుని బాణాలకు ఛిద్రం కాదు.

తియ్యనైన అమృత వచనములు చేసే వనమాలి తో రమించిన స్త్రీ శీతలములైన గాలులకు తాపము చెందదు. తామర తూడులవంటి కర చరణాల వనమాలితో రమించిన స్త్రీ చంద్రుని కిరణాలకు విలవిలలాడదు.

కారుమబ్బుల వంటి వనమాలి తో సుఖము పొందిన యువతి యొక్క హృదయం విరహ బాధను చెందదు. శుభ్రమైన పీతాంబరములు ధరించిన వనమాలితో రమించిన స్త్రీ పరిజనుల వికటములకు నిట్టూరుపు చెందదు.

అన్ని భువనములలోని జనులలో ఉత్తమ యువకుడైన వనమాలితో రమించిన వనిత కరుణార్ద్రమైన విరహాన్ని కలుగదు.

శ్రీ జయదేవ కవి వచనముల ద్వారా హరి మన హృదయాలలో ప్రవేశించుగాక.

**శ్లో. మనోభవానందన! చందనానిల**
**ప్రసీద రే దక్షిణ! ముంచ వామతాం**
**క్షణం జగత్ప్రాణ! నిధాయ మాధవం**
**పురో మమ ప్రాణహరో భవిష్యసి**

మనోభవునికి ఆనందం కలిగించే చందనవనం నుండి వీచు ఓ పవనమా, దక్షిణ దిక్కునుండి ప్రసరించువాడా, నీ వంకరతనాన్ని వీడుము. జగతికి ప్రాణమునిచ్చు ఓ వాయువా! మాధవుడిని ఒక్క క్షణం నా ముందు నిలుపుము. నన్ను బాధించి నా ప్రాణాలను హరిస్తున్నావు.

**శ్లో. రిపు రివ సఖీ సంవాసో~యం శిఖీవ హిమానిలో**
**విష మివ సుధారశ్మిర్యస్మిన్దునోతి మనోగతే**
**హృదయమదయే తస్మిన్నేవం పునర్వలతే బలాత్**
**కువలయ దృశాం వామ: కామో నికామనిరంకుశ:**

అతడు నా మనసులో ఉండుట వలన, చెలికత్తెల నడుమ వుండటం నన్ను బాధిస్తున్నది. అమృతకిరణాలు వర్షించే చంద్రుడు కూడా విషం వలే హింసిస్తున్నాడు. కృష్ణుని చుట్టూ నా మనస్సు తిరుగుతున్నది. కఠినుడైన మన్మధుడు పద్మనయనలను పీడిస్తున్నాడు.

**శ్లో. బాధాం విదేహి మలయానిల! పంచబాణ**
**ప్రాణాన్గృహాణ న గృహం పునరాశ్రయిష్యే**
**కిం తే కృతాంత భగిని! క్షమయా తరంగై:**
**అంగాని సించ మమ శామ్యతు దేహదాహ:**

ఓ విదేహి, ఓ మలయానిలుడా, నన్ను బాధించుము. నా గృహమునకు నేను ప్రాణములతో తిరిగివెళ్ళను. ఓ యమునా నదీ, నీ తరంగాలతో నా తనువును తడుపుము. అలా నా దేహమునకు వుపశమనము కలుగుగాక.

**శ్లో. ప్రాతర్నీల నిచోల మచ్యుత మురః స్సంవీత పీతాంబరం**
**రాధాయాశ్చకితం విలోక్య హసతి స్వైరం సఖిమండలే**
**వ్రీడా చంచల మంచలం నయనయో రాధాయరాధాననే**
**స్వాదుస్మేరముఖోయమస్తు జగదానందాయనందాత్మజ:**

తెల్లవారుఝామున రాధామాధవులు తమ మందిరము నుండి వచ్చినప్పుడు రాధ యొక్క నల్లని వస్త్రాన్ని అచ్యుతుడు, వాని పీతాంబరాన్ని రాధ కట్టుకున్నారు. అదిచూచిన చెలికత్తెలు పకపకా నవ్వగా సిగ్గు పడుచున్న రాధను చిరునవ్వుతో చూస్తున్న కృష్ణుడు జగమునకు ఆనందము కలిగించుగాక.

**||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే నాగర నారాయణ: నామ సప్తమ స్సర్గ:||**



www.newaavakaaya.com presents :

గీత గోవిందం

# అష్టమ: స్సర్గ: - విలక్ష్య లక్ష్మీపతి:

**శ్లో. అధ కధమపి యామినీం వినీయ**

**స్మర శర జర్జరితాపి సా ప్రభాతే**

**అనునయ వచనం వదంత మగ్రే**

**ప్రణతమపి ప్రియమాహ సాభ్యసూయం**



రాత్రి మొత్తం మన్మధుని బాణాల కారణంగా జర్జరితురాలై బాధగా గడిపిన రాధ, ప్రభాత సమయంలో తన ప్రియుడు తనముందు వినయంగా నిలచి తన తప్పును మన్నించమని ప్రాధేయ పడుచున్నప్పుడు, అసూయతో రాధ ఇలా అంటున్నది...

**అష్టపది 17**

- **లక్ష్మీపతి రత్నావళీ భరవీ రాగ యతి తాళాభ్యాం గీయతే**

**రజన జనిత గురు జాగర రాగ కషాయిత మలస నివేశం**

**వహతి నయనమనురాగమివ స్ఫుటముదిత రసాభినివేశం**

**హరి హరి యాహి మాధవ! యాహి కేశవ! మా వద కైతవ వాదం**

**తా మనుసర సరసీరుహలోచన! యా తవ హరతి విషాదం (ధృవం)**

---

కజ్జల మలిన విలోచన చుంబన విరచిత నీలిమ రూపం
దశన వసనమరుణం తవ కృష్ణ! తనోతి తనోరనురూపం

వపురనుహరతి తవ స్మర సంగర ఖర నఖర క్షత రేఖం
మరకత శకల కలిత కల ధౌత లెపేరివ రతి జయ లేఖం

చరణ కమల గళదలక్త సిక్తమిదం తవ హృదయముదారం
దర్శయతీ వ బహిర్మదనద్రుమ నవ కిసలయ పరివారం

దశన పదం భవదధర గతం మమ జనయతి చేతసి ఖేదం
కథయతి కథమధునాపి మయా సహ తవ వపురే తదభేదం

బహిరివ మలినతరం తవ కృష్ణ! మనోపి భవిష్యతి నూనం
కథమథ వంచయసే జనమనుగత మసమశర జ్వర దూనం

భ్రమతి భవానబలా కబళాయ వనేషు కిమత్ర విచిత్రం
ప్రథయతి పూతనికైవ వధూ వధ నిర్దయ బాల చరిత్రం

శ్రీ జయదేవ భణిత రతి వంచిత ఖండిత యువతి విలాపం
శృణుత సుధా మధురం విబుధా విబుధాలయతోపి దురాపం

మాధవ! కేశవా! కపటములాడకుము. పద్మనయనుములవాడా, నీ విరహాన్ని పోగొట్టే ఆ యువతి వెంట వెళ్ళు. నీ ఎర్రబడి అలసిన కనురెప్పల రసాభినవేశం, అనురాగం స్పష్టంగా కనిపిస్తున్నవి.





కాటుక కనులను చుంబించుటవలన నల్లబారిన నీ పెదవులు నీ నల్లని రూపమునకు సరిపోయినవి. రతికేళిలో గోటి గాట్లు పడిన నీ శరీరం మరకత సకలాలతో బంగారు ఆభరణాలతో రతిజయలేఖ లాగా ప్రకాశిస్తున్నది.

ఒక యువతి యొక్క చరణాలనుండి జారుతున్న ఎర్రని లత్తుకతో తడిసిన నీ రొమ్ము చిగురుటాకు లాగా ఉన్నది. నీ పెదవిపై వేరొక యువతి పంటిగాట్లు నాకు బాధ కలిగించుచున్నది.

నీ శరీరం కూడా నీ మనస్సు వలెనే మలినమయ్యింది. ఎందుకంటే, మన్మధ జ్వరంచే నిన్ను ఆశ్రయిస్తున్న వారిని నువ్వు వంచిస్తున్నావు కనుక.

నీవు వనంలో అబలలను కబళించుటకు తిరుగుతున్నావు. దీనికి ఆశ్చర్యం కలగటంలేదు. ఎందుకంటే చిన్నతనంలోనే పూతనను చంపిన దయలేని చరిత్ర వుంది కదా.

రతి వంచితయైన నాయిక యొక్క విలాపమును, జయదేవ కవి వర్ణించగా వినండి. స్వర్గంలో కూడా లభ్యంగాని మధురమైన స్వామి శృంగార చరిత వినండి.

**శ్లో. తవేదం పశ్యంత్యా: ప్రసరనుదరాగం బహిరివ**

**ప్రియా పాదాలక్త చ్ఛురిత మరుణద్యోతి హృదయం**
**మమాద్య ప్రఖ్యాత ప్రణయ భర భంగేన కితవ**
**త్వదాలోక: శోకాదపి లజ్జాం జనయతి**

ఓ మోసకారీ, ప్రియురాలి పాదాల లత్తుక తో ఎర్రబడిన నీ శరీరం అనురాగాన్ని కనబరుస్తున్నది. నిన్ను చూచినయెడ ఎంతో ప్రఖ్యాతి గడించిన మన ప్రేమ భంగమైనది. దీనివలన దు:ఖం కంటే సిగ్గు కలుగుతున్నది.

**శ్లో. అంతర్మోహన మౌళి ఘూర్ణన చలన్మందార విభ్రంశన**
**స్తంభాకర్షణ దృష్టి హర్షణ మహా మంత్ర: కురంగీ దృశాం**
**దృప్యద్దానవ దూయమాన దివిషద్దుర్వార దు:ఖాపదాం**
**భ్రంశ: కంస రిపోర్వ్యపోహయతు వ: శ్రేయాంసి వంశీ రవ:**

లేడి కన్నులు గలిగిన వనితల మనస్సులను మూర్చించునది, తలలను ఊపగలది, మందారములను క్రింద పడవేయునది, స్తంభించగలది, ఆకర్షించగలది, బాధించగలది, సంతోషము గలుగజేయునది, గర్వించే దానవుల పరితపించే దేవతల దు:ఖాలను నశింపజేయునది అయిన కంసుని వధించిన శ్రీ కృష్ణుని వేణుగానం అధిక శ్రేయస్సు కలిగించుగాక.

**||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే విలక్ష్య లక్ష్మీపతిర్నామ అష్టమస్సర్గ:||**

# నవమ: స్సర్గ: - ముగ్ధ ముకుంద:

**శ్లో. తా మధ మన్మధ ఖిన్నాం**

**రతి రభస భిన్నాం విషాద సంపన్నాం**

**అనుచింతిత హరి చరితాం**

**కలహాంతరిత మువాచ రహసి సఖీ**

మన్మధునిచే ఖిన్నురాల్తై, రతి కోరికచే భిన్నురాల్తై, విషాదముతో, హరి చరితములనే నిరంతరం చింతనచేయు కలహాంతరిక యైన రాధ తో రహస్యంగా సఖి ఇలా అంటోంది.

**అష్టపది 18**

- **ఆమందముకుంద: ఘూర్జరీ రాగ యతి తాళాభ్యాం గీయతే**

**హరిరభిసరతి వహతి మధు పవనే**

**కిమపరమధిక సుఖం సఖి! భవనే**

**మాధవే మాకురు మానిని! మానమయే (ధృవం)**

**తాళ ఫలాదపి గురుమతి సరసం**

**కిము విఫలీ కురుషే కుచ కలశం**

**కతి న కథితమిద మనుపద మచిరం**

**మా పరిహార హరిమతిశయ రుచిరం**





**కిమితి విషీదసి రోదిషి వికలా**

**విహసతి యువతి సభా తవ సకలా**

**మృదు నళినీదళ శీతల శయనే**

**హరిమవలోకయ సఫలయ నయనే**

**జనయసి మనసి కిమితి గురు ఖేదం**

**శృణు మమ వచన మనీహిత భేదం**

**హరిరుపయాతు వదతు బహు మధురం**

**కిమితి కరోషి హృదయమతివిధురం**

**శ్రీ జయదేవ భణిత మతిలలితం**

**సుఖయతు రసిక జనం హరి చరితం**

ఓ మానినీ! మాధవుణ్ణి కోపించకు. వసంతకాలపు పవనము వీచు సమయంలో హరి నీ రహస్య ప్రదేశానికి వస్తున్నాడు. ఇంతకన్నా సుఖకరమేమున్నది?

తాటి పండ్ల కన్నా పెద్దవి, రసవంతము అయిన నీ కుచ కలశాలను ఎందుకు వృధా చేసికొంటావు?

మనోహరుడైన హరిని పరిహరించకు. ఈ విషయం నీకు ప్రతిసారీ ఎంతగానో చెబుతున్నా ఏమని దు:ఖిస్తున్నావు? ఎందుకు రోదిస్తున్నావు? నీ స్నేహితురాండ్రు నిన్ను చూచి నవ్వుతున్నారు.

నీటి తుంపరలతో చల్లనైన తామరాకుల శయ్యపై పవళించిన స్వామిని సేవించి, నీ కనులను సఫలం చేసికో. ఎందుకంత మనస్సులో దు:ఖిస్తున్నావు? ఏ బేధం లేకుండా చెప్పే నా మాటలు

విను. హరి నీ వద్దకు వచ్చి అతి మధురములైన పలుకులు పలుకును. ఏల నీ హృదయాన్ని అలా దు:ఖపెట్టుకొనుచున్నావు?

శ్రీ జయదేవుడు చెప్పిన అతి లలితములగు హరి చరితములు రసిక జనులకు సుఖము కలిగించుగాక.

**శ్లో. స్నిగ్ధే యత్పరుషాసి యత్ప్రణమతి స్తబ్ధాసి యద్రాగిణి**
**ద్వేషథాసి యదున్ముఖే విముఖతాం యాతాసి తస్మింప్రియే**
**తద్యుక్తం విపరీత కారిణి తవ శ్రీ ఖండ చర్చా విషం**
**శీతాంశుస్తపనో హిమం హుతవహ: క్రీడా ముదో యాతనా:**

నీ ప్రియుడు నీ యెడ స్నేహంగా ప్రవర్తిస్తున్నా, ఎందుకు పరుషంగా మాట్లాడుతున్నావు? అతడు ప్రమాణం చేస్తున్నా, ఎందుకు స్తబ్ధురాలపై వున్నావు? అతడు అనురాగం కురిపించినా, ఎందుకు ద్వేషిస్తున్నావు? అతడు నీయెడ సుముఖంగా వున్నా, నీవెందుకు విముఖత చూపుతున్నావు? నీ విపరీత ప్రవర్తన వలన చందనం విషం గానూ, చల్లని కిరణాల చంద్రుడు పరితపింపజేసే సూర్యునిగాను, హిమము అగ్ని వలెనూ, క్రీడల యందు ఆనందము యాతనగా మారడం యుక్తమే కదా?

**శ్లో. సాంద్రానంద పురందరాది దివిషద్బృందై రమందాదరాత్**
**ఆనమ్రైర్మకుటేంద్ర నీల మణిభి: సందర్శితేందిందిరం**
**స్వచ్ఛందం మకరంద సుందర మిళన్మందాకినీ మేదురం**
**శ్రీ గోవింద పదారవిందమశుభ స్కందాయ వందామహే**

ఎంతో ఆదరంతో నమ్రములై ఆనందం గల పురందరాది దేవతా బృందము యొక్క కిరీటాలలోని ఇంద్రనీల మణులే భ్రమరములుగా, సుందరంగా స్వచ్ఛంగా ప్రవహించే మందాకినీ నదియే మకరందంగా గల గోవిందుని పాదారవిందములను అశుభములు పోగొట్టుటకు వందనం చేస్తున్నాము.

**||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే కలహాంతరితావర్ణనే ముగ్ధ ముకుందో నామ నవమ స్సర్గః||**





# దశమ: స్సర్గ: - చతుర చతుర్భుజ:

**శ్లో. అత్రాంతరే మస్పృణ రోష వశాదసీమ**

**ని:శ్వాస ని:సహ ముఖీం సుముఖీ ముపేత్య**

**సవ్రీడమీక్షిత సఖీ వదనాం దినంతే**

**సానంద గద్గద పదం హరిరిత్యువాచ**

రోషంతో నిట్టూర్పులతో చెలికత్తె సమక్షంలో వున్న రాధ దగ్గరకు శ్రీహరి బిడియంతో, ఆనందంతో తడబడుతూ, సాయంకాలవేళ ఇలా చెబుతున్నాడు.

**అష్టపది 19**

- **చతురచతుర్భుజ రాగరాజి చంద్రోద్యోత: దేశవరాళీ రాగాష్టతాళీ తాళాభ్యాం గీయతే**

**వదసి యది కించిదపి దంత రుచి కౌముది**

**హరతి దర తిమిరమతిఘోరం**

**స్పురదధర శీధవే తవ వదన చంద్రమా**

**రోచయతు లోచన చకోరం**

**ప్రియే! చారుశీలే! ప్రియే! చారుశిలే**

**ముంచ మయి మానమనిదానం**

**సపది మదనానలో దహతి మమ మానసం**

**దేహి ముఖ కమల మధు పానం (ధృవం)**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

సత్యమేవాసి యది సుదతి! మయి కోపినీ

దేహి ఖర నఖర శర ఘాతం

ఘటయ భుజ బంధనం జనయ రద ఖండనం

యేనవా భవతి సుఖ జాతం

త్వమసి మమ భూషణం త్వమసి మమ జీవనం

త్వమసి మమ భవ జలధి రత్నం

భవతు భవతీహ మయి సతతమనురోధినీ

తత్ర మమ హృదయ మతియత్నం

నీల నళినాభమపి తన్వి! తవ లోచనం

ధారయతి కోక నద రూపం

కుసుమ శర బాణ భావేన యది రంజయసి

కృష్ణ మిదమేత దనురూపం

స్ఫురతు కుచ కుంభయోరుపరి మణి మంజరీ

రంజయతు తవ హృదయ దేశం

రసతు రశనాపి తవ ఘన జఘన మండలే

ఘోషయతు మన్మధ నిదేశం

స్థల కమల గంజనం మమ హృదయ రంజనం

జనిత రతి రంగ పర భాగం

భణ మస్పృణ వాణి! కరవాణి చరణ ద్వయం

సరస లసదలక్తక రాగం





**స్మర గరళ ఖండనం మమ శిరసి మండనం**

**దేహి పద పల్లవముదారం**

**జ్వలతి మయి దారుణో మదన కదనానలో**

**హరతు తదుపాహిత వికారం**

**ఇతి చటుల చాటుపటు చారు ముర వైరిణో**

**రాధికామధి వచన జాతం**

**జయతి జయదేవ కవి భారతీ భూషితం**

**మానినీ జన జనిత శాతం**

రాధా, నీవు మాట్లాడునప్పుడు నీ దంతముల కాంతితో నా భయమనే చీకటి పారిపోతుంది. నా చకోరములైన కన్నులకు, నీ ముఖబింబము యొక్క అధరామృతముతో సంతోషము కలుగజేయుము.

మంచి శీలము గల ఓ ప్రియ, నాపై కోపము వద్దు. మదనాగ్నితో దహించబడుచున్న నాకు నీ ముఖ కమలం లోని మధువును జుర్రుకోనిమ్ము.

ఇంకా కోపమయితే, నీ గోళ్ళతో గిచ్చుము, నీ బాహువులలో నన్ను బంధించుము, నీ దంతములతో నన్ను కొరుకుము. నీకు ఏవిధం గా ఆనందం కలిగితే ఆవిధంగా నన్ను శిక్షింపుము.

నీవే నా భూషణం, నీవే నా జీవనం. నీవే నా భవజలధి రత్నానివి. నన్ను అనుసరించి నాపై దయజూపుము.

ఓ తన్వీ, నీ కన్నులు ఎర్రని కలువల వలే అందముగా వున్నవి. ఆ ఎర్ర కన్నులనే మన్మధ బాణాలు నా నల్లని శరీరాన్ని కూడా ఎర్రగా చేసిన బాగుండును.

నీ స్తన యుగము పై గల మణి మంజరి నా హృదయాన్ని రంజిల్లజేయు గాక. నీ జఘనములపై గల ఆభరణం మన్మధుని నివేశం తెలియజేయుగాక.

ఓ సుమధుర భాషిణీ, రతి రంగంలో నీ పాదాలు ప్రకాశిస్తూ, తామరల కన్నా ఎక్కువ అందంతో నన్ను రంజింప జేస్తాయి. అటువంటి నీ పాదాలకు ఎర్రపు రంగు పూస్తాను.

నీ పాదాలను నా తలపై పెట్టుము. అవి మన్మధుడనే విషానికి విరుగుడు కదా. మన్మధుని వలన కలిగిన వికారములు నీ చరణాల వలన తొలగిపోవును.

శ్రీకృష్ణుడు రాధతో సుందరములుగా, మధురములుగా, చతురములుగా పలికినట్లు చెప్పిన జయదేవుని గీతములు యువతీ జనుల హృదయాలను రంజిల్ల జేయుగాక.

**శ్లో. పరిహార కృతాతంకే! శంకాం త్వయా సతతం ఘన**
**స్తన జఘనయాక్రాంతే స్వాంతే పరానవకాశినీ**
**విశతి వితనోరన్యో ధన్యో న కోపి మమాంతరం**
**ప్రణయిని! పరీరంభారంభే విదేహి విధేయతాం**

నన్ను శంకింపకుము. పెద్ద స్తనములు, పిరుదులు గల నీవు తక్క వేరెవరికీ నా హృదయంలో స్థానం లేదు. అశరీరి అయిన మన్మధుడు దప్ప వేరొకరు నా హృదయంలో ప్రవేశింపలేడు. నీ కౌగిలితో నన్ను తృప్తి పరచుము.

**శ్లో. ముగ్ధే! విదేహి మయి నిర్దయ దంత దంశం**
**దోర్వల్లి బంధ నిబిడ స్తన పీడనాని**
**చండి! త్వమేవ ముదముద్వహ పంచ బాణ**
**చాండాల కాండ దళనా దసవ: ప్రయంతి**

ముగ్ధురాలా, నీ దంతములతో నన్ను కొరుకుము. నీ బాహువులలో నన్ను బంధింపుము. నీ కఠినమైన కుచములతో పీడించుము. ఓ చండీ! దయలేని ఆ మన్మధుడు నా శరీరాన్ని బాణాలతో గాయపరచి ప్రాణాములు తీస్తున్నాడు. నీకు ఆనందమే కదా.

**శ్లో. శశిముఖి! తవ భాతి భంగుర భ్రూ:**
**యువ జన మోహ కరాళకాళసర్పీ**
**తదుదిత భయ భంజనాయ యూనాం**
**త్వదధర శీధు సుధైవ సిద్ధ మంత్ర:**

ఓ చంద్రముఖీ! నీ కనులు యువజనులను మూర్చింపజేయు సర్పములవలే వున్నవి. ఆ సర్ప భయం పోవాలంటే, నీ అధరామృతమే సిద్ధ మంత్రము.

**శ్లో. వ్యధయతి వృధా మౌనం తన్వి! ప్రపంచయ పంచమం**
**తరుణి! మధురాలాపైస్తాపం వినోదయ దృష్టిభి:**
**సుముఖి! విముఖీ భావం తావద్విముంచ న ముంచ మాం**
**స్వయమతిశయ స్నిగ్ధో ముగ్ధే! ప్రియోయ ముపస్థిత:**

ఓ తరుణీ, నీ మౌనం నన్ను పీడిస్తున్నది. పంచమ స్వరంతో మధురముగా పలుకుము. నీ చూపులతో నా పరితాపమును తొలగించుము. ఓ సుముఖీ, విముఖురాలివై నన్ను విడిచిపెట్టవద్దు. ఓ ముగ్ధ, ఎంతో ప్రేమతో నేను నీ దగ్గరకు వచ్చాను. నన్ను వంచింపకుము.

**శ్లో. బంధూక ద్యుతి బాంధవోయమధర: స్నిగ్ధో మధూక చ్ఛవి:**
**గండశ్చండి! చకాస్తి నీల నళిన శ్రీ మోచనం లోచనం**

**నాసాత్యేతి తిల ప్రసూన పదవీం కుందాభదంతి! ప్రియే**

**ప్రాయ స్త్వన్ముఖ సేవయా విజయతే విశ్వం స పుష్పాయుధ:**

ఓ చండీ, తెల్లని దంతములు కలదానా, నీ ముఖమును సేవించుటచే మన్మధుడు విశ్వాన్ని జయించాడు. నీ అధరములు బంధూక పువ్వు కాంతితో వున్నది. నీ కళ్ళు నల్లని కలువల వలే వున్నవి. నీ చెక్కిలి మధూక పుష్పం వలే వుంది. నీ ముక్కు నువ్వు పుష్పం లాగా వుంది.

**శ్లో. దృశౌ తవ మదాలసే వదనమిందు సందీపనం**

**గతిర్జన మనోరమా విధుత రంభ మూరుద్వయం**

**రతిస్తవ కలావతీ రుచిర చిత్రలేఖే భ్రువౌ**

**అహో! విబుధ యౌవతం వహసి తన్వి! పృధ్వీ గతా**

రాధా నీ చూపులు మదాలసలు, నీ వదనం ఇందుమతి వలే ఉజ్వలం, నీ కదలిక జనులకో మనోరమములు, నీ తొడలు అరటి స్తంభముల కంటే ఘనము, నీ రతి కౌశలం కలావంతము, నీ కనుబొమలు చిత్రమైన రేఖలు, నీవు ఈ భూమిపై గల దేవలోకపు దానవు.

**శ్లో. స ప్రీతిం తనుతాం హరి: కువలయాపీడేన సార్ధం రణే**

**రాధా పీన పయోధర స్మరణ కృత్కుంభేన సంభేదవాన్**

**యత్ర స్విద్యతి మీలతి క్షణమపి క్షిప్రం తదాలోకన**

**వ్యామోహేన జితం జితం జితమభూత్కంసస్య కోలాహల:**





కువలయపీడ కుంభస్థలం రణంలో శ్రీహరి చూచినప్పుడు, రాధ యొక్క పీనపయోధరములు గుర్తుకు రాగా, క్షణకాలం ఆయనకు ఆనందంతో కన్నులు మూసికొనగా, తనే గెలిచానని భ్రాంతి తో చిందులు వేస్తున్న కంసుని జూచి నిర్భయంగా జూస్తున్న కృష్ణుడు మనకు ఆనందం కలిగించుగాక.

**||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే చతురచతుర్భుజో నామ దశమస్సర్గః||**

# ఏకాదశ: స్సర్గ: - సానంద దామోదర:

**శ్లో. సుచిరమనునయనేన ప్రీణయిత్వా మృగాక్షీం**
**గతవతి కృతవేశే కేశవే కుంజశయ్యాం**
**రచిత రుచిర భూషాం దృష్టి మోషే ప్రదోషే**
**స్ఫురతి నిరవసాదం కాపి రాధాం జగాద**

కేశవుడు ఉచితమైన దుస్తులు ధరించి, మృగాక్షి యైన రాధను అనునయించి, పొదరింటిలోని పూలశయ్యపైకి జేరాడు. దు:ఖము తొలగినదై రాధ కూడా రతికి అనుసారమైన దుస్తులు దివ్య భూషణములు ధరించినది. ఆ సమయంలో రాధతో చెలికత్తె ఇలా అంటున్నది.

**అష్టపది 20**

- **శ్రీహరితాళరాజి జలధరవిలసిత: వసంత రాగ యతి తాళాభ్యాం గీయతే**

**విరచిత చాటు వచన రచనం చరణే రచిత ప్రణిపాతం**
**సంప్రతి మంజుళ వంజుళ సీమని కేళిశయన మనుయాతం**
**ముగ్ధే! మధు మధన మనుగత మనుసర రాధికే (ధృవం)**

**ఘన జఘన స్తన భార భరే దర మంధర చరణ విహారం**
**ముఖరిత మణి మంజీరముపైహి విదేహి మరాళ వికారం**

**శృణు రమణీయతరం తరుణీ జన మోహన మధురిపు రావం**
**కుసుమ శరాసన శాసన వందిని పిక నికరే భజ భావం**





---

**అనిల తరళ కిసలయ నికరేణ కరేణ లతా నికురుంబం**

**ప్రేరణమివ కరభోరు కరోతి గతిం ప్రతి ముంచ విలంబం**

**స్ఫురితమనంగ తరంగ వశాదివ సూచిత హరి పరిరంభం**

**పృచ్ఛ మనోహర హార విమల జల ధార మముం కుచ కుంభం**

**అధిగతమఖిల సఖీభిరిదం తవ వపురపి రతి రణ సజ్జం**

**చండి! రణిత రశనా రవ డిండిమ మభిసర సరస మలజ్జం**

**స్మర శర సుభగ నఖేన సఖీ మవలంబ్య కరేణ సలీలం**

**చల వలయ క్వణితై రవబోధయ హరిమపి నిగదిత శీలం**

**శ్రీ జయదేవ భణిత మధరీకృత హారముదాసిత వామం**

**హరి వినిహిత మనసా మధితిష్ఠతు కంఠతటీ మవిరామం**

ఓ ముగ్ధురాలైన రాధ ! మధురమైన మాటలాడువాడునూ, నీ పాదాక్రాంతుడును అయిన కృష్ణుడు నీతో క్రీడించడానికి అనుకూలమైన శయ్యపై వున్నాడు. నీవు ఆ మధుసూదనుని అనుసరించుము.

ఘనమైన పిరుదులు మరియు కుచములు కలదానా, మందగమనంతో మణిమంజీరముల చప్పుళ్ళతో వానిని జేరుము.

తరుణీ జనులకు మోహనైన మాధవుని మధురిపు రావం విను. మదనుని శాసనాన్ని వందనజేసే కోకిలారావాన్ని విను.

ఏనుగు తొండము వంటి తొడలు గలదానా, తీగలు తమ చిగురాకుల చేతులతో విలంబన లేకుండా వాని వద్దకు వేళ్ళమని ప్రేరేపిస్తున్నాయి.

కుంభాల వంటి స్థనములపై హారములనెడి జనధారలు మదనుని తరంగాల వలన కదులుచూ, నీకు హరి యొక్క కౌగిలింత కలదని చెబుతున్నాయి.  నిజమో కాదో ఆ కుచకుంభాలనే అడుగు.

ఓ చండీ, నీ అలంకారమును బట్టి సఖులందరికీ నీవు రతిరణాని వెళుతున్నట్లు తెలిసిపోయింది. కనుక సిగ్గు పడకుండా నీ ఆభరణాలు ధ్వని చేస్తుండగా స్వామి చెంత జేరుము.

మన్మధుని బాణములవంటి చక్కని గోళ్ళు కల నీ చేతులతో, సఖి సహాయంతో, నీ స్వామి చెంతకు పొమ్ము.  నీ గాజుల రవళితో నీ రాకను వానికి ఎరిగించుము.

శ్రీ జయదేవ కవి విరచిత గీతాలు స్త్రీల హారముల వలే గాక, హరియందు మనసు గల భక్తులందరి కంఠసీమ లో ఎల్లప్పుడూ ఉండుగాక.

**శ్లో. అక్ష్ణోర్నిక్షిపదంజనం శ్రవణయోస్తాపించ గుచ్చావలీం**
**మూర్ధ్ని శ్యామ సరోజ దామ కుచయో: కస్తూరికా పత్రకం**
**ధూర్తానామభిసర సంభ్రమ జుషాం విష్వజ్ఞికుంజే సఖి**
**ధ్వాంతం నీల నిచోళ చారు సుదృశాం ప్రత్యంగ మాలింగతి**

కళ్ళలో కాటుక, తలలో నల్లని కలువపూలు, స్తనములపై కస్తూరి రేఖలు, కప్పుకొనుటకు నల్లని దుప్పటి వలే ఈ చీకటి ప్రకాశిస్తున్నది. ఇది ధూర్తతతో అభిసరించే స్త్రీల అంగాలను కౌగిలించుకొంటునట్లుగా భాసిస్తున్నది.





---

**శ్లో. కాశ్మీర గౌర వపుషా మభిసారికాణాం**
**ఆబద్ధ రేఖమభితో రుచి మంజరీభి:**
**ఏతత్తమాల దళ నీలతమం తమిస్రం**
**తత్ప్రేమహేమ నికషోపలతాం తనోతి**

అభిసారికల శరీరాలు కుంకుమ పువ్వులవలే వున్నాయి. వారి మణిమంజీరాల కాంతులు వారి చేతులపై వ్యాపించి యున్నవి. ఈ నల్లని చీకటి శ్రీకృష్ణుని ప్రేమ యనే బంగారాన్ని పరీక్షించే ఒరిపిడి రాయి వలే వుంది.

**శ్లో. హారావళీ తరళ కాంచన కాంచిదామ**
**కేయూర కంకణ మణి ద్యుతి దీపితస్య**
**ద్వారే నికుంజ నిలయస్య హరిం నిరీక్ష్య**
**వ్రీడావతీ మథ సఖీ మియ మిత్యువాచ**

హారాల్లో మధ్య కల నాయికామణి కాంతి, మంజీర కంకణముల మణుల కాంతి తో చీకటి తొలగిపోగా, హరిని జూచి సిగ్గు పడిన రాధను జూచి సఖి ఇలా అంటున్నది.

**అష్టపది 21**

- **సానందదామోదర ప్రేమద్రుమపల్లవ: వరాళీ రాగ రూపక తాళాభ్యాం గీయతే**

**మంజుతర కుంజ తల కేళి సదనే**
**ఇహ విలస రతి రభస హసిత వదనే**
**ప్రవిశ రాధే! మధవ సమీపమిహ**
**కురు మురారే! మంగళ శతాని (ధృవం)**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

**నవ లసదశోక దళ శయన సారే**

**ఇహ విలస కుచ కలశ తరళ హారే**

**కుసుమ చయ రచిత శుచి వాస గేహే**

**ఇహ విలస కుసుమ సుకుమార దేహే**

**మృదు చల మలయ పవన సురభి శీతే**

**ఇహ విలస మదన శర నికర భీతే**

**వితత బహువల్లి నవ పల్లవ ఘనే**

**ఇహ విలస పీనకుచ కుంభ జఘనే**

**మధు ముదిత మధుప కుల కలిత రావే**

**ఇహ విలస కుసుమశర సరస భావే**

**మధురతర పిక నికర నినద ముఖరే**

**ఇహ విలస దశన రుచి రుచిర శిఖరే**

**విహిత పద్మావతీ సుఖ సమాజే**

**భణతి జయదేవ కవిరాజ రాజే**

రతిక్రీడ యందు ఉత్సాహంతో నగుమోము గల ఓ రాధ, అందమైన క్రీడా గృహంలో మాధవుని సమీపానికి జేరుము.

కుచ కలశములపై తరళములైన హారము గలదానా, లేత అశోక దళాల పానుపు పై జేరుము.

కుసుమ సుకుమారమైన దేహము కలదానా, పూలతో అలంకృతమైన శుభ్రమైన శయనగృహంలోకి ప్రవేశించుము.

మదనుని శరములకు భీతిల్లినదానా, మృదువైన మలయ మారుత పరిమాల ను పొదరింటిలో అనుభవించు.

విలాసవంతమైన చనులు మరియు పిరుదులు కలదానా, దట్టమైన తీగలు లతల సాంద్ర్యాన్ని పొదరింటిలో అనుభవించు.

పూలబాణములు ధరించిన మదనుని యందు సరసమైన భావం కలదానా, తేనెలు త్రావిన తుమ్మెదలు మ్రోగెడి పొదరింటిలో ఆనందమును అనుభవించుము.

పద్మావతి తో *(జయదేవుని భార్య పేరు పద్మావతి)* గూడి కవిరాజు జయదేవుడు ఆనందంతో గీతములు పాడుతుంటే అందరకూ సుఖము కలుగుగాక.

**శ్లో. త్వాం చిత్తేన చిరం వహన్నయమతి శ్రాంతో భృశం తాపిత:**
**కందర్పేణ చ పాతుమిచ్ఛతి సుధా సంబాధ బింబాధరం**
**అస్యాంకం తదలంకురు క్షణమిహ భ్రూ క్షేప లక్ష్మీ లవ**
**క్రీతే దాస ఇవోపసేవిత పదాంభోజే కుత: సంభ్రమ:**

స్వామి మన్మధ బాధతో నిన్ను చిరకాలం తలచి తలచి అలసినాడు. నీ అధరపానము చేయు కోరికతో ఉన్నాడు. క్షణకాలం అతని వక్షస్థలమును జేరుము. నీ పాదాక్రాంతుడైన అతని వలన భయమెందుకు.

---

**శ్లో. సా ససాధ్వస సానందం గోవిందే లోల లోచనా**

**శింజాన మంజు మంజీరం ప్రవివేశ నివేశనం**

గోవిందుని యందు మగ్నమైన కన్నులు గల రాధ భయంతో, ఆనందంతో, అందెల రవములతో పొదరింటిలోనికి ప్రవేశించింది.

*[ఈ 22వ అష్టపదిని దక్షిణ భారత భజన సాంప్రదాయంలో కళ్యాణ అష్టపది అంటారు. దీనిని భజన పద్ధతిలో రాధా/రుక్మిణీ/సీతా/పద్మావతీ కళ్యాణం చేసేరోజు ప్రత్యేకంగా పాడుతారు.]*

**అష్టపది 22**

- **సానందగోవింద రాగశ్రేణి కుసుమాభరణ: వరాళీ రాగ యతి తాళాభ్యాం గీయతే**

**రాధా వదన విలోకన వికసిత వివిధ వికార విభంగం**
**జల నిధిమివ విధు మండల దర్శన తరళిత తుంగ తరంగం**
**హరిమేక రసం చిరమభిలషిత విలాసం**
**సా దదర్శ గురు హర్ష వశంవద వదనమనంగ నివాసం (ధృవం)**

**హారమమలతర తారమురసి దధతం పరిలంబ్య విదూరం**
**స్ఫుటతర ఫేన కదంబ కరంబితమివ యమునా జల పూరం**

**శ్యామళ మృదుళ కళేబర మండలమధిగత గౌర దుకూలం**
**నీల నళినమివ పీత పరాగ పటల భర వలయిత మూలం**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

**తరళ దృగంచల చలన మనోహర వదన జనిత రతి రాగం**

**స్ఫుట కమలోదర ఖేలిత ఖంజన యుగమివ శరది తడాగం**

**వదన కమల పరిశీలన మిళిత మిహిర సమ కుండల శోభం**

**స్మిత రుచి రుచిర సముల్లసితాధర పల్లవ కృత రతి లోభం**

**శశి కిరణ చ్ఛురితోదర జలధర సుందర సుకుసుమ కేశం**

**తిమిరోదిత విధు మండల నిర్మల మలయజ తిలక నివేశం**

**విపుల పులక భర దంతురితం రతి కేళి కలాభిరధీరం**

**మణి గణ కిరణ సమూహ సముజ్వల భూషణ సుభగ శరీరం**

**శ్రీ జయదేవ భణిత విభవ ద్విగుణీకృత భూషణ భారం**

**ప్రణమత హృది వినిధాయ హరిం సుచిరం సుకృతోదయ సారం**

చంద్రుని చూచి ఉప్పొంగేడి సముద్రము వలే హృదయంలో సంతోషం పెల్లుబికినవాడు, రాధ పట్ల అనురాగము కలవాడు, ఎల్లకాలం ఆమెతో విలాసాన్ని కోరినవాడును, ఆనందంతో వెలుగుచున్న ముఖము కలవాడు, మన్మధ నివాసుడు అయిన శ్రీహరిని రాధ చూచెను.

కృష్ణుని రాధ కౌగిలించినపుడు, ఆమె హారం కృష్ణుని ఎదపై పడింది. అప్పుడు కృష్ణుడు ఆమెకు తెల్లని నురుగుతో ప్రకాశిస్తున్న నల్లని యమునా నది వలే కనిపించాడు.

పీతాంబరము ధరించిన నల్లని మృదువైన శరీరం గల స్వామి, పచ్చని పరాగముతో కప్పబడిన నల్లని కలువ వలే రాధకు కనిపించాడు.

అందమైన కన్నుల ముఖములో రతియందు ఆసక్తి గలిగి, వికసించిన కలువల నడుమ నల్లని పక్షి యుగము గల సరస్సు వలే కనిపిస్తున్నాడు.

రాధ యొక్క కమలమనే ముఖాన్ని చూచుటకు వచ్చిన సూర్యుని వలే దేదీప్యమైన కర్ణకుండలములు గలవాడు, అందమైన పెదవిపై చిరునవ్వు చిందించుచూ రతి యందు ఆసక్తి కనబరచినవాడు లాగా శ్రీ హరి కనిపించాడు.

నల్లని కేశముల మధ్య తెల్లని పూలతో హరి మధ్య వెన్నెలతో మెరయు నల్లని మేఘం వలే, చీకటిలో ఉదయించిన చంద్రుడివలే నల్లని ముఖముపై తెల్లని చందన తిలకం కలిగి ఉన్నాడు.

పూలతో అలంకరింపబడినవాడు, రతికేళి కళలతో చంచలమైనవాడు, మణిగణ భూషణాలతో శరీరం పై ప్రకాశిస్తూ కనిపించాడు.

శ్రీ జయదేవుని గీతములచే ఆభూషణములు ద్విగుణీకృతమైన హారిని సుకృతమును కలిగించమని హృదయము నందు నమస్కరించండి.

**శ్లో. అతిక్రమ్యాపాంగం శ్రవణ పథ పర్యంత గమన**
**ప్రయాసేనేవాక్ష్ణో స్తరళతర భావం గమితయో:**
**ఇదానీం రాధాయా: ప్రియతమ సమాలోక సమయే**
**పపాత స్వేదాంబు ప్రసర ఇవ హర్షాశ్రు నికర:**

శ్రీకృష్ణుని దివ్యమైన రూపమును సేవించెడి వేళ, రాధకు రతికేళికి ఆయత్తమగు సమయమున కలుగు మనోద్వేగము వలన చెక్కిళ్ళపై చెమట బిందువులు ముత్యాల వలే ప్రకాశించాయి.





**శ్లో. భజంత్యా స్తల్పాంతం కృత కపట కండూతి పిహిత**
**స్మితం యాతే గేహాద్బహిరవహితాళి పరిజనే**
**ప్రియాస్యం పశ్యంత్యా: స్మర పరవశాకూత సుభగం**
**సలజ్జా లజ్జాపి వ్యగమదివ దూరం మృగదృశ:**

రాధ సంగమాభిలాషను గమనించిన చెలికత్తెలు పొదరింటిని విడిచి చీకటిలోకి జారుకొనగా, రాధ బిడియము వదిలి, కృష్ణుని దరిజేరి తన మనోవాంఛను వివరించెను.

**శ్లో. సానందం నంద సూనుర్దిశతు పరతరం సమ్మదం మంద మందం**
**రాధామాధాయ భాహ్వోర్వివరమను దృఢం పీడయంప్రీతి యోగాత్**
**తుంగౌ తస్యా ఉరోజావతను వరతనోర్నిర్గతౌ మా స్మ భూతాం**
**పృష్టం నిర్భిద్య తస్మాద్బహిరితి వలిత గ్రీవమాలోకయన్వ:**

ఆనందంతో కృష్ణుడు, సౌందర్య శృంగార రూపిణిని గట్టిగా కౌగిలించుకొనగా, ఆమె కుచముల మొనలు తన హృదయాన్ని ఛేదించెనా యని వెనుదిరిగి చూచుచుండగా, వాని ముఖమును తనవైపుకు త్రిప్పుకొని రాధ ఆనందించుచుండెను.

**శ్లో. జయ శ్రీ విన్యస్తైర్మహిత ఇవ మందార కుసుమై:**
**స్వయం సిందూరేణ ద్విప రణ ముదా ముద్రిత ఇవ**
**భుజాపీడ క్రీడా హత కువలయపీడా కరిణ:**
**ప్రకీర్ణాసృగ్బిందుర్జయతి భుజ దండో మురజిత:**

ఒకప్పుడు కువలయపీడయనే ఏనుగును దాని తొండము మెలిపెట్టి చంపగా దేవతల పూలవర్షంతో ఎర్రనైన బాహువులు ఇప్పుడు రాధను కౌగిలిస్తున్నాయి.

**శ్లో. సౌందర్త్యైకనిధే రనంగ లలనా లావణ్య లీలా జుషో**

**రాధాయా హృది పల్వలే మనసిజ క్రీడైక రంగ స్థలే**

**రమ్యోరోజ సరోజఖేలన రసిత్వాదాత్మన: ఖ్యాపయస్**

**ధ్యాతుర్మానస రాజ హంస నిభతాం దేయాన్ముకుందో ముదం**

సకల సౌందర్యాది గుణములచే ప్రకాశిస్తూ, రతిలీలా వినోద విలాస సాగరమైన రాధా హృదయమున నిరంతమూ విహరించుటచేత మానస రాజహంస అని ప్రసిద్ధినొందిన ముకుందుడు ఎల్లరనూ రక్షించు గాక.

**||ఇతి శ్రీ జయదేవకృతౌ గీతగోవిందే రాధికామిలనే సానందదామోదరోనామ ఏకాదశస్సర్గ:||**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

## ద్వాదశ: స్సర్గ: - సుప్రీత పీతాంబర:

**శ్లో. గతపతి సఖీ బృందేమంద త్రపాభర నిర్భర**
**స్మర పరవశాకూత స్పీత స్మిత స్నపితాధరం**
**సరస మనసం దృష్ట్వా రాధాం ముహుర్నవ పల్లవ**
**ప్రసవ శయనే నిక్షిప్తాక్షీమువాచ హరి: ప్రియాం**

చెలికత్తెలు అందరూ వెళ్ళిన తరువాత చిరకాలవియోగము కారణంగా మదనతాపారతుడైన కృష్ణుడు రాధతో ఈ విధంగా అంటున్నాడు.

**అష్టపది 23**

- **మధురిపు విద్యాధరలీల: విభాస రగైకతాళీ తాళాభ్యాం గీయతే**

**కిసలయశయన తలే కురు కామిని! చరణ నళిన వినివేశం**
**తవ పద పల్లవ వైరి పరాభవమిదమనుభవతు సువేశం**
**క్షణ మధునా నారాయణ మనుగత మనుసర రాధికే (ధృవం)**

**కర కమలేన కరోమి చరణమహ మాగమితాసి విదూరం**
**క్షణముపకురు శయనోపరి మామివ నూపురమనుగతి శూరం**

**వదన సుధా నిధి గళితమమృతమివ రచయ వచనమనుకూలం**
**విరహమివాపనయామి పయోధర రోధకమురసి దుకూలం**

**ప్రియ పరిరంభణ రభస వలితమివ పులకిత మతిదురవాపం**

**మదురసి కుచ కలశం వినివేశయ శోషయ మనసిజ తాపం**

**అధర సుధా రసముపనయ భామిని! జీవయ మృతమివ దాసం**

**త్వయి వినిహిత మనసం విరహానల దగ్ధ వపుషమవిలాసం**

**శశిముఖి! ముఖరయ మణి రశనా గుణమనుగుణ కంఠ నినాదం**

**శ్రుతి యుగళే పిక రుత వికలే మమ శమయ చిరాదవసాదం**

**మామతివిఫల రుషా వికలీకృత మవలోకితు మధు నేదం**

**లజ్జితమివ నయనం తవ విరమతి విస్ృజ వృధా రతి ఖేదం**

**శ్రీ జయదేవ భణితమిద మనుపద నిగదిత మధురిపు మోదం**

**జనయతు రసిక జనేషు మనోరమ రతి రసభావ వినోదం**

ఓ రాధికా, అప్పుడే వికసించిన పూలకన్నా మృదుపైన నీ పాదాలను ఈ పూలపానుపు పై పెట్టి, ఈ పువ్వుల గర్వ మణచుము. ఈ నారాయణుని నారీ సహితుని గావించుము.

చాలా దూరం నుండి వచ్చిన కారణంగా నీకు అలసి ఉంటావు. నీవు శయనించిన, నేను ఈ కరములతో నీకు పరిచర్య జేసెదను.

చంద్రుని అమృతకిరణములకన్నా మధురమైన నీ మాటలచే నన్ను రంజిల్లజేయుము. సుందరము, కఠినముల్లైన నీ చనులను గప్పిన వస్త్రమును తీసివేయుము.

ఓ ప్రేయసీ, రోమాంచముల్లైన నీ స్తనములతో నను బిగువుగా ఆలింగనము గావించి మదన తాపమును పోగొట్టుము.

నీ విరహ తాపముచే దగ్ధమైన నన్ను నీ మధురమైన అధరామృతముచే జీవితుని జేయుము.

ఓ చంద్రవదనా, కోకిలారావములతో విసుగెత్తిన నాకు, నీ శ్రావ్యమైన మాటలు, అందెల తాళములతో ఆనందింపజేయుము.

నీవు నన్ను అకారణంగా దూషించుట వలన సిగ్గుపడవలదు. ఇక ఆలసింపక నా దరిజేరుము.

శ్రీ జయదేవ విరచితమైన శృంగార రసమయమైన పదములు రసిక జనులకు భావవినోదము కలిగించుగాక.

**శ్లో. (సురతారంభ చంద్రహాస:)**

**ప్రత్యూహ: పులకాంకురేణ నిబిడాశ్లేషే నిమేషేణ చ**
**క్రీడాకూత విలోకితేధర సుధాపానే కధానర్మభి:**
**ఆనందాధిగమేన మన్మధ కలా యుద్ధేపి యస్మిన్నభూత్**
**ఉద్భూత: స తయోర్బభూవ సురతారంభ: ప్రియంభావుక:**

పిమ్మట రాధాకృష్ణులు అనురాగచిత్తులై, కౌగిలింతలతో చుంబనములతో బాహ్యప్రపంచమును మరచి, మన్మధ కళా యుద్ధమును నెరపిరి.

**శ్లో. (కామతృప్త కామినీహాస:)**

**దోర్భ్యాం సంయమిత: పతోధర భరేణాపీడిత: పాణిజై**
**రావిద్ధో దశనై: క్షతాధర పుట: శ్రోణీ తటేనాహత:**
**హస్తేనానమిత: కచేధర మధు స్యందేన సమ్మోహిత:**
**కాంత: కామపి తృప్తిమాప తదహో! కామస్య వామా గతి:**

రాధ, తన బరువైన కుచములతో, కృష్ణుని వక్షమును గట్టిగా నొక్కి, వాని భుజములను అదిమిపట్టి, అధరమున అధరము బట్టి రతికేళి సలుపుతూ, శ్రీకృష్ణుడు బాధనొందక ఆనందమునొందుచుండెను.

**శ్లో. (పౌరుషరస ప్రేమవిలాస:)**

**మారాంకే రతి కేళి సంకుల రణారంభే తయా సాహస**
**ప్రాయం కాంత జయాయ కించిదుపరి ప్రారంభి యత్సంభ్రమాత్**
**నిష్పందా జఘన స్థలీ శిథిలితా దోర్వల్లిరుత్కంపితం**
**వక్షో మీలితమక్షి పౌరుష రస: స్త్రీణాం కుత: సిధ్యతి**

రాధ కృష్ణునితో రతికేళికి ఉపక్రమించగా, బరువగు పిరుదులు మరియు చను భారమున ఆ తలంపు వ్యర్ధమాయెను.

**శ్లో. (కామాద్భుతాభినవ మృగాంకలేఖన:)**

**తస్యా: పాటల పాణిజాంకితమురో నిద్రా కషాయే దృశౌ**
**నిర్ధౌతోధర శోణిమా విలులితా: స్రస్తా: స్రజో మూర్ధజా:**
**కాంచీదామ దర శ్లథాంచలమితి ప్రాతర్నిఖాతైర్దృశో**
**రేభి: కామశరై స్తదద్భుత మభూత్పత్యుర్మన: కీలితం**

ఆ రతిక్రీడా వినోదమున రాధ విజృంభించగా ఆమె రవిక జారిపోయెను, చీర ఊడిపోయెను, జుట్టు ముడి వీడిపోయెను.  ఎర్రని పెదవులు కాంతి వీడెను.

**శ్లో. వ్యాలోల: కేశ పాశస్తరళితమలకై: స్వేద మోక్షౌ కపోలౌ**
**క్లిష్టా బింబాధర శ్రీ: కుచ కలశ రుచా హారితా హార యష్టి:**

**కాంచీ కాంతిర్వ్హతాశా స్తన జఘున పదం పాణినాచ్చాద్య సద్య:**

**పశ్యంతీ సత్రపా సా దదపి విలుళితా ముగ్ధ కాంతిర్దినోతి**

ముత్యాలహారము చిక్కుబడగా, ముడి వూడిన కేశములు స్వేదమున దడిసి చికాకు పరచుచుండగా, రతిక్రియలో గలిగిన చెమటను ఒక చేతితో తుడుచుకొనుచూ, సిగ్గుచే ఒకచేత వక్షమును గప్పుకొనుచూ అర్ధ ని మీల నేత్రములతో మాధవుని జూచుచుండెను.

**శ్లో. ఈషన్మీలిత దృష్టి ముగ్ధ విలసత్సీత్కార ధారా వశాత్**

**అవ్యక్తాకుల కేళి కాకు వికసద్దంతాంశు ధౌతాధరం**

**శాంత స్తబ్ద పయోధరం భృశ పరిష్వంగాత్కురంగీ దృశో**

**హర్షోత్కర్ష విముక్త ని:సహ తనోర్ధన్యో ధయత్యాననం**

రతి శ్రమతో ఆయాసము జెందిన రాధను జూచి దగ్గరకు జేర్చి, గాఢముగా ఆలింగనము జేసి, అధరమూనుచుండగా, రాధ ఆనందాతిశయమున అరమోడ్పులతో మాధవుని సౌందర్యము గాంచుచూ సుఖమునొందెను.

**శ్లో. అధ సహసా సుప్రీతం సురతాంతే సా నితాంత ఖిన్నాంగీ**

**రాధా జగాద సాదర మిద మానందేన గోవిందం**

అంతట రాధ రతికేళి విలాసమును అనుభవించి, అలసియున్ననూ గోవిందుడు తనయందు కనబరచిన అనురాగము తలచి ఇట్లు చెప్పెను.

**అష్టపది 24**

- **సుప్రీతపీతాంబర తాళశ్రీణీ రామక్రియా రాగ యతి తాళాభ్యాం గీయతే**





కురు యదు నందన! చందన శిశిరతరేణ కరేణ పయోధరే
మృగమద పత్రకమత్ర మనో భవ మంగళ కలశ సహోదరే
నిజగాద సా యదు నందనే క్రీడతి హృదయానందనే (ధృవం)

అళికుల గంజనమంజనకం రతి నాయక సాయక మోచనే
త్వదధర చుంబన లంబిత కజ్జల ఉజ్వలయ ప్రియ లోచనే

నయన కురంగ తరంగ వికాస నిరాస కరే శృతి మందలే
మనసిజ పాశ విలాస ధరే శుభ వేశ నివేశయ కుండలే

భ్రమర చయం రచయంతముపరి రుచిరం సుచిరం మమ సమ్ముఖే
జిత కమలే విమలే పరికర్మయ నర్మజనక మళకం ముఖే

మృగమద రస వలితం లలితం కురు తిలకమళిక రజనీకరే
విజిత కళంక కళం కమలానన విశ్రమిత శ్రమ శీకరే

మమ రుచిరే చికురే కురు మానద మనసిజ ధ్వజ చామరే
రతి గలితే లలితే కుసుమాని శిఖండి శిఖండక డామరే

సరస ఘనే జఘనే మమ శంబర దారణ వారణ కందరే
మణి రశనా వసనాభరణాని శుభాశయ వాసయ సుందరే

శ్రీ జయదేవ వచసి రుచిరే సదయం హృదయం కురు మండనే
హరి చరణ స్మరణామృత నిర్మిత కలి కలుష జ్వర ఖండనే





ఓ యదునందనా! రతి క్రీడయందు అలసిన నాకు తామర తూడులు మరియు చందనము వలే చల్లనైన నీ హస్తములతో నా స్తనములపై కస్తూరిని అలంకరించుము.

నీ చుంబనముల వలన నా కాటుక పోయినది. నా కనులకు కాటుక దిద్దుము.

నేత్రములనెడి లేళ్ళు పారిపోకుండా రెండు వైపులా పగ్గముల వలే వున్న నా కర్ణములకు కుండలములను పెట్టుము.

వికసించిన పద్మము వలే ఉన్న నా ముఖముపై తుమ్మెద వలే నుండెడి భూషణములను అలంకరించుము.

రతికేళి వలన గలిగిన చెమటతో చెదిరిన తిలకమును దిద్ది ఈ చంద్రబింబములాంటి ముఖము యొక్క అందమును అనుభవించుము.

అభిమానవతుల ప్రేమానురాగములను దొంగిలించువాడా! రతికేళిలో వీడిన నా కురులను ముడివేసి పువ్వులతో అలంకరించుము. కొండలవంటి నా పిరుదులపై వస్త్రమును సవరించి అలంకరించుము.

హరి చరణ స్మరణామృతమైన శ్రీ జయదేవుని కృతి సకల జన హృదయములకు ఆనందము కలిగించి కలి కలుషాన్ని హరించుగాక.

**శ్లో. రచయ కుచయో: పతం చిత్రం కురుష్వ కపోలయో:**
**ఘటయ జఘనే కాంచీం ముగ్ధస్రజా కబరీ భరం**
**కలయ వలయ శ్రేణీం పాణౌ పదే మణి నూపురౌ**
**ఇతి నిగదిత: ప్రీత: పీతాంబరోపి తధాకరోత్**





కృష్ణా, నీ ఎడబాటులో మన్మధుడు నన్ను వేధించగా, నిన్ను మది దలంచి, నీ చెంతకు జేరి రతి క్రీడలో అలసిన నాకు స్తనములపై మకరి పత్రమును అద్దుము. చెక్కిళ్ళపై చిత్రలేఖనము జేయుము. ఒడ్డాణము పెట్టుము. సిగలో పువ్వులను తురుముము. చేతులకు గాజులు, కాలియందెలు తొడుగుము. అంతట పీతాంబరధారి రాధను అలంకరించి ఆమె సౌందర్యమునకు ఆనందించెను.

**శ్లో. యద్గాంధర్వ కలా సుకౌశలమనుధ్యానం చ యద్వైష్ణవం**
**యస్ఫృంగార వివేక తత్వ రచనా కావ్యేషు లీలాయితం**
**తత్సర్వం జయదేవ పండిత కవే: కృష్ణైక తానాత్మన:**
**సానందా: పరిశోధయంతు సుధియ: శ్రీ గీత గోవిందత:**

వైష్ణవుండగు జయదేవ పండిత కవి, శ్రీకృష్ణుని యందు గల తన భక్తినీ, రచనా వైదూష్యముతో శృంగార సంగీత సమ్మిళితమైన ఈ గీత గోవిందమును రచించెను.

**శ్లో. శ్రీ భోజదేవ ప్రభస్య రమాదేవీ సుత శ్రీ జయదేవకస్య**
**పరాశరాది ప్రియ వర్గ కంఠే శ్రీ గీతగోవింద కవిత్వమస్తు**

శ్రీ భోజదేవ రమాదేవిల పుత్రుడగు శ్రీ జయదేవుని ఈ గీతగోవింద కావ్యము నా ప్రియతములగు పరాశరాదుల గొంతులందు ధ్వనించుగాక.

**శ్లో. సాధ్వీ! మాధ్వీక! చింతా న భవతి భవత: శర్కరే! కర్కశాసి**
**ద్రాక్షే! ద్రక్ష్యంతి కే త్వామమృత! మృతమసి క్షీర! నీరం రసస్తే**
**మాకంద! క్రంద కాంతాధర ధర! న తులాం గచ్ఛ యచ్ఛంతి భావం**
**యావచ్ఛృంగార సారం శుభమివ జయదేవస్య వైదగ్ధ్య వాచ:**





ఎల్లరికీ శుభమును కలుగజేయు శృంగార రస భరితమైన జయదేవుని గీతగోవింద కావ్య నుందు చక్కెర యంతో కఠినమైనది, ద్రాక్ష పువ్వు కల దోషమున్నది, అమృతము మృతమైనది, పాలు నీరుగారి పోయినది, మామిడీ నీ యందు టెంకె కలదు, కాంతాధరోష్టమా మీరెవరూ సాటిరారు.

**శ్లో. ఇథం కేళి తతిర్విహృత్య యమునాకూలే సమం రాధయా**
**తద్రోమావళి మౌక్తికావళి యుగేవేణీ భ్రమం బిభ్రతి**
**తత్రాహ్లాది కుచ ప్రయాగ ఫలయోర్లిప్సావతోర్హస్తయో:**
**వ్యాపారా: పురుషోత్తమస్య దదతు స్ఫీతాం ముదం సంపదం**

ఈవిధంగా యమునానదీ తటమున రాధ యొక్క స్తనముల పట్టుట యందు ఆసక్తుడైన పురుషోత్తముని కేళీలీలలు గల ఈ కావ్యమును చదివినవారికి, వినినవారికి సకల సౌభాగ్యములు కలుగుగాక.

**||ఇతి శ్రీజయదేవకృతౌ గీతగోవిందే సుప్రీతపీతాంబరో నామ ద్వాదశస్సర్గ:||**



www.newaavakaaya.com presents :

# గీత గోవిందం

---

## మంగళము

చిత్తజుని కన్నయకు జయ మంగళం

మదహరిభక్తికైన చిత్తవృత్తుడోత్తమునకు (చిత్తజుని)

అందమైన చంద్రుని నిందించు ముఖారవింద

మిందిరానంద గోవింద నందనందనుకీ (చిత్తజుని)

బాలరామ రాముడై క్షేమమొసగు సకల గుణ

రాముడౌ మా పట్టాభి రామస్వామీ రూపునకూ (చిత్తజుని)

కోరి భక్తిమీర జేరి దారికన్న వారి కలుషారి వారి

భూరి వైభవ కస్తూరి రంగ శౌరి కినీ (చిత్తజుని)

మా రామభద్రునికి జయ మంగళం

గోపల కృష్ణునికి శుభ మంగళం

సద్గురూ స్వామికి జయ మంగళం

ఆంజనేయ స్వామికి శుభ మంగళం

ముకుంద రాధే ముకుంద రాధే ముకుంద రాధే మాంపాహి

కళ్యాణ రాధే కళ్యాణ రాధే కళ్యాణ రాధే మాంపాహి

## ॥శ్రీకృష్ణార్పణమస్తు॥